APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 08-12-2024 | సంపుటి : 15 | సంచిక : 151 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



**టెక్స్టైల్ పార్క్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

2లో




## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

- ఎడిటర్, నీలగిరివార్త.




## గాంధీభవన్ వెలవెల!

**తెలంగాణ భవన్ కళకళ!!**

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- నమ్మి వానబోస్తే షార్ట్‌ఫిల్మ్ ప్రివ్యూలో పాల్గొన్న కేటీఆర్
- బీఆర్ఎస్ అధికారం మాత్రమే పోయింది పోరాట యావ, చేవపోలేదని ఉద్ఘాటన
- హామీల అమలులో కాంగ్రెస్ విఫలం
- అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలను లేవనెత్తుతాం!

2లో

# కేసీఆర్‌కు రేవంత్ రిక్వెస్ట్!

### సలహాలు ఇవ్వాలని బీఆర్ఎస్ అధినేతకు విజ్ఞప్తి

- ఇంట్లోనే ఉండడం సరికాదని మాజీ సీఎంకు విన్నపం
- గంధంవారిగూడెం సభలో సీఎం రేవంత్ కలవరింత
- మలిదశ పోరులో నల్లగొండ పాత్ర కీలకమని వెల్లడి
- ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతాచారిది నల్లగొండ జిల్లానే
- నల్లగొండ జిల్లా అభివృద్ధిపై బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యం
- గతంలో ప్రారంభించిన ప్రాజెక్టులకు కేసీఆర్ పాలనలో బ్రేక్
- అన్ని ప్రాజెక్టుల పూర్తికి కృషి చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో నల్లగొండ జిల్లా పాత్ర మరువలేనిదని సీఎంరేవంత్ రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గంధంవారిగూడెంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ప్రసంగించారు. ఉద్యమ సమయంలో ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతాచారిది నల్లగొండ జిల్లానే అని అన్నారు. నల్లగొండ జిల్లాలో అడుగుపెట్టినప్పుడల్లా సాయుధ రైతాంగ పోరాటం గుర్తొస్తుందని తెలిపారు. నల్లగొండకు కృష్ణా జలాలు వస్తే ఫ్లోరైడ్ సమస్య తీరుతుందని ప్రజలు భావించారు. కానీ పాలించిన పదేళ్లు నల్లగొండ జిల్లాను బీఆర్ఎస్ నేతలు నిర్లక్ష్యం చేశారని అన్నారు. గతంలో ప్రారంభించిన ప్రాజెక్టులన్నీ కేసీఆర్ హయాంలో నిలిచిపోయాయని తెలిపారు. ఉమ్మడి పాలనలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్లగొండకు అధిక నష్టం జరిగిందని గుర్తుచేశారు. తాను హామీ ఇస్తున్నా!నల్లగొండ జిల్లాలోని ప్రాజెక్టులు అన్నీ పూర్తి చేసేందుకు ఎంతైనా ఖర్చు చేస్తా అని భరోసా ఇచ్చారు. గతంలో వరి పంట వేస్తే ఉరి వేసుకున్నట్లే అని కేసీఆర్ అన్నారు. కానీ తాము వరి పంటకు బోనస్ ఇచ్చి మరీ కొనుగోలు చేస్తున్నామని అన్నారు. తాము ఓడిపోయినా

మిగతా 2వ పేజీలో...





## తల్లికి అన్నం పెట్టనోడు! పినతల్లికి బంగారు గాజులెలా?

కాంగ్రెస్ సర్కారు తీరు తల్లికి అన్నం పెట్టనోడు.. పినతల్లికి బంగారు గాజులు చేయిస్తానన్నాడట! అనే సామెతను గుర్తు చేస్తోంది. మహిళలను కోటీశ్వరులను చేస్తానన్న ప్రభుత్వ హామీపై సందేహాలు కలిగిస్తోంది. తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులు అందుకు ఆజ్యం పోసప్తున్నాయి. ఈ విషయంలో ఇప్పటికే సర్కారు తీరుపై ప్రజా సంఘాలు, మేధావులు, తెలంగాణ అభిమానుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విగ్రహంలో మార్పులు తెలంగాణ అస్తిత్వంపైనే దాడిగా పేర్కొంటుండగా, వాస్తవంగా గతంలో రూపొందించిన విగ్రహం.. తలపై కిరీటం, మెడలో చిన్నచిన్న ఆభరణాలు, పెద్దహారం, నడుముపై వడ్డాణం, పట్టు చీరతో అష్టలక్ష్మీగా దర్శనమిచ్చినట్లు ఉంది. ప్రస్తుతం సీఎం రేవంత్ సర్కారు.. మార్పుల పేరుతో కిరీటం, పెద్ద హారం తీసేశారు. పట్టుచీరకు బదులు ముతక చీర రంగులు అద్ది సాధారణ అతివగా తీర్చిదిద్దడం.. మహిళలను కోటీశ్వరులను చేస్తా మన్న ప్రభుత్వ మాటలకు పొంతన లేకుండా ఉంది. సర్కారు ఆలోచన తీరు ఎలా ఉన్నా.. విగ్రహంలోనే ఐశ్వర్యాన్ని ఇష్టపడని ముఖ్యమంత్రి.. భవిష్యత్‌లో మహిళలు కోటీశ్వరులుగా మారితే సహించగలుగు తారా? అసలు ఆ హామీ నెరవేరు తుందా? లేదంటే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న కొద్ది మంది మహిళలు మాత్రమే కోటీశ్వరులుగా ఉండి.. మిగతా వారంతా తెలంగాణ తల్లి విగ్రహంలా సాధారణ అతివలుగా ఉండిపోవాలా?

- నీలగిరివార్త.

# కోర్టుకు 'తెలంగాణ తల్లి' వివాదం!

- హైకోర్టులో ప్రముఖ రచయిత జూలూరి పిల్
- విగ్రహంలో మార్పులు తెలంగాణ అస్తిత్వంపైనే దాడి
- డిసెంబర్ 9న విగ్రహం ప్రతిష్టను ఆపాలని విజ్ఞప్తి
- కేసీఆర్‌పై రాజకీయ కక్షతో సోయిలేని కుట్రలు

బ్యూరోచీఫ్ – నీలగిరివార్త :

రేవంత్ కు షాక్ తగిలింది తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై బిగ్ ట్విస్ట్ చోటుచేసుకుంది. నూతన తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై జూలూరి గౌరీ శంకర్ హైకోర్టుకు వెళ్లారు. డిసెంబర్ 9న సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలని పిల్ వేశారు. తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులను తెలంగాణ



ప్రజలు, మేధావులు రచయితలు, కవులు, కళాకారులు వ్యతిరేకిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విగ్రహంలో మార్పులు అంటే తెలంగాణ అస్తిత్వం

మిగతా 2వ పేజీలో...

## విగ్రహంపై చర్చ అవసరమా?

- ప్రజా గాయకురాలు విమలక్క ఆవేదన
- ఎక్కడ విజయం సాధించారని విజయోత్సవాలు
- ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పాలించడం లేదు
- ఎన్‌కౌంటర్లు లేని తెలంగాణ కోసం పోరాడితే వరుస ఎన్‌కౌంటర్లు

2లో



## యాదాద్రి జిల్లాలో ఘోరం

- చెరువులోకి దూసుకెళ్లిన కారు
- ఐదుగురు జల సమాధి
- ఈత రాక నీట మునిగిన యువకులు

యాదాద్రి భువనగిరి జిల్లాలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. అతి వేగం, పొగ మంచు ఐదుగురు యువకుల ప్రాణాలు మింగేసింది. భూదాన్‌పోచంపల్లి మండలం జలాల్‌పూర్ వద్ద కారు అదుపు తప్పి చెరువులోకి దూసుకె ళ్లి కారు చెరువులో మునిగిపోవడంతో ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు.

2లో

# స్థానిక సమరానికి సర్వం సన్నద్ధం

- హామీల అమలుపై కాంగ్రెస్ ప్రచారం
- పథకాలే ప్రచారాస్త్రంగా కాంగ్రెస్
- హామీలపై నిలదీస్తూ ప్రజల్లోకి వెళ్లే యత్నంలో బీఆర్ఎస్, బీజేపీ
- పది నెలలక్రితం ముగిసిన సర్పంచుల పదవీకాలం
- పంచాయతీ ఎన్నికలే లక్ష్యంగా ప్రధాన పార్టీల దృష్టి
- ఎన్నికల ఏర్పాట్లపై దృష్టి పెట్టిన అధికార యంత్రాంగం

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఇతర పార్టీలనేతలు సన్నద్ధం అవుతున్న నేపథ్యం. అధికార యంత్రాంగం ముందుగా గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై దృష్టి పెట్టిన నేపథ్యంలో గ్రామాల్లో సందడి మొదలైంది. ఆరు గ్యారంటీలే ప్రధానంగా అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ పథకాల అమలు తీరును ప్రజలకు వివరిస్తూ పట్టు నిలుపుకోవాలని భావిస్తోంది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్, బీజేపీ




వ్యూహాత్మకంగా గ్రామాల్లో ప్రచారానికి సిద్ధమవుతున్నాయి. సంక్రాంతికి కొత్త సర్పంచులు వస్తారని ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలతో జిల్లాలో వివిధ పార్టీల ప్రతినిధులు కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. గ్రామస్థాయిలో ఎక్కడ ఏ కార్యక్రమం జరిగినా ముందుంటున్నారు. స్థానిక ఎన్నికల ఆశావహులు గ్రామాల్లో తిరుగుతూఅందర్నీ పలకరిస్తున్న పరిస్థితి కొనసాగుతున్న నేపథ్యం. చిన్న చిన్న శుభకార్యాలకు సైతం హాజరవుతున్నారు. ఎవరికి వారే తమ ప్రాబల్యాన్ని పెంచుకునే దిశగా సిద్ధం అవుతున్నారు. కరీంనగర్ జిల్లాలో 260 గ్రామ

మిగతా 2వ పేజీలో...


## ఆదర్శమూర్తికి అశ్రునివాళి



కరిగే కాలంలో తరగని జ్ఞాపకం మీరు...
మా ఆలోచనల్లో ప్రతిరూపం మీరు...
మీ ఆశయం... మీ పట్టుదల...
మీ వ్యక్తిత్వం మాకు మార్గదర్శకం...
మీ అకాల మరణం మాకు తీరనిలోటు. దివికేగిన మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... అశ్రునయనాలతో అంజలి ఘటిస్తూ...

కీ॥శే॥ గరికపాటి రాఘవయ్య గారు
మరణం: 28-11-2024

భార్య:
గరికపాటి వెంకటరత్నమ్మ

కుమారులు - కోడళ్లు:
గరికపాటి వెంకట్రావు - అన్నపూర్ణ
గరికపాటి ఆంజనేయ ప్రసాద్ - నాగమణి

కూతుళ్లు - అల్లుళ్లు:
చల్లా వెంటరామారావు - సత్యవతి
బోయపాటి నాగశిరోమణి - కీ॥శే॥ అప్పారావు
మనగాల వెంకటేశ్వరరావు-సంధ్యారాణి

మనుమళ్ళు, మనుమరాళ్లు.

పెద్దకర్మ: ది.08.12.2024 ఆదివారం రోజున ఖమ్మం, బైపాస్ రోడ్, భద్రాద్రి కాలనీ, కరుణగిరి ఎదురుగా, సాయిబాబా టెంపుల్ రోడ్, కేంద్రియ విద్యాలయం దగ్గరలోగల మా స్వగృహం నందు జరుగును.

# టెక్స్టైల్ పార్క్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**ఐటీ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు**



**వరంగల్‌బ్యూరో - నీలగిరివార్త :** కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధిపై ముఖ్య మంత్రి ప్రత్యేక దృష్టి సాధించారని, వారు ఆశించిన మేరకు త్వరితంగా అభివృద్ధి జరగాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ జిల్లా గీసుకొండ మండలం శాయంపేటలో మెగా టెక్స్టైల్ పార్క్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యు రాలు డాక్టర్ కడియం కావ్య,రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బసవరాజు సా-రయ్య, శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రావుల రాజేశ్వరరావు, టిజిఐఐసి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,కుడా వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్ తో కలిసి సందర్శించారు. మెగా టెక్స్టైల్ పార్క్ లో ఫోటో ఎగ్జిబిషన్ను మంత్రి తిలకించారు. కైటెక్స్, యంగ్ ఇండియా, గణేష కంపెనీల ద్వారా చేప డుతన్న కార్యకలాపాలను ఛాయాచిత్ర ప్రదర్శనలో పరిశీలించి ఆయా కంపెనీలకు సంబంధించిన ఉ త్పాదక వివరాలను అడిగి తెలుసుకున్నారు. 198 ఎకరాల్లో ఏర్పాటు చేసిన కైటెక్స్ కంపెనీ కు వెంటనే రోడ్డు మార్గం వేసి వచ్చే జనవరి వరకు ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశం లో కుడా వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, డీఎఫ్ఓ అనుజ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, టిజిఐఐసి మేనేజింగ్ డైరెక్టర్ విష్ణు వర్ధన్ రెడ్డి, చీఫ్ జనరల్ మేనేజర్ రవి, జోనల్ మేనేజర్ అజ్మీర స్వామి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఎంపిడిసిఎల్ ఎస్ ఈ మధుసూదన్, డిఆర్డీఓ కౌసల్య దేవి, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులోకి దూసుకెళ్లిన కారు

- ఐదుగురు జల సమాధి
- ఈత రాక నీట మునిగిన యువకులు



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** యాదాద్రి భువనగిరి జిల్లాలోఈరోజు ఉ దయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవిం చింది,అతివేగం, పొగ మంచు ఐదు గురు యువకుల ప్రాణాలను మింగే సింది. భూదాన్ పోచంపల్లి మండలం జలాల్‌పూర్ వద్ద కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ఘట నలో కారు చెరువులో మునిగిపోవడంతో ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పో యా-రు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరు కున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ఈత రాకపోవడంతో ఐదుగురు మృతి చెందినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటన ఈరోజు ఉద యం తెల్లవారు జామున జరిగినట్టు తెలుస్తుంది. హైదరాబాద్ హయత్ నగర్ ఆర్టీసీ కాలనీకి చెందిన ఆరుగురు యువకులు హర్ష, దినేశ్, వంశీ, బాలు, వినయ్, మణికంత హైదరాబాదు నుండి వలిగొండలో పార్టీ చేసుకు నేందుకు తెల్లవారు జామున హైదరాబాదు నుండి బయలుదేరారు. భూదాన్ పోచంపల్లి మండలం జలాల్ పూర్ సమీపంలోకి రాగానే కారు అదుపుతప్పి చెర-వులోకి దూసుకెళ్లింది. తెల్లవారు జామున పొగ మంచు ఉండడంతో పాటు చెరువు వద్ద మూల మలుపు కూడా ఉండ డంతో పొగ మంచుతో రోడ్డు కనిపించక పోవడంతో కారు అదుపు తప్పి చెరువులోకి దూసుకుపోయింది. యువకులు బయటకు వచ్చే ప్రయత్నం చేసిన ప్పటికీ ఈత రాకపోవ డంతో జల సమాధి అయ్యారు. ప్రమాద సమయంలో కారులో ఆరుగురు యువకులు ఉన్నారు. అందులో ఈత వచ్చిన మణికంఠ యువకుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ఒడ్డుకు చేరుకున్న మణికంఠ 100 కు ఫోన్ చేశాడు. దీంతో పోలీసులు జలాల్ పూర్ గ్రామస్తులు చెరువు నుండి కారుతో పాటు యువకుల మృతదేహాలను వెలికి తీశారు. అయితే మణికంఠను చికిత్స కోసం హైదరాబాద్ కు పోలీసులు తరలించారు. మృతదే హాలను పోస్టుమార్టం కోసం భువనగిరి ఆసుపత్రికి తరలించారు.

# అండగా నిలిచిన రామకృష్ణాపూర్ యువత



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :** మంచిర్యాల జిల్లా రామకృష్ణ పూర్ భగత్ సింగ్ నగర్ ఏరియాకు చెందిన నిరుపేద కుటుంబానికి అండగా నిలిచింది పట్టణ యువజన సంఘం. రామకృష్ణాపూర్ యువత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో దాతల నుండి స్వీకరించిన పేది వేల రూపాయలను ప్రముఖుడైన అబ్దుల్ అజీజ్ చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ పేదింటి అమ్మాయి వివాహానికి యువకులు రాజేష్ ఆధ్వర్యంలో దాత లు ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. నాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువకుడు సాధిక్ డ్రెస్సింగ్ టేబుల్ ఇచ్చినట్లు మానవత్వానికి కోల్ బెల్ట్ ప్రతీక అని యువకులను అభినందించారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేష్, ఉపాధ్యక్షుడు వెరైటీ తిరుపతి, బింగి శివ కిరణ్, లాడెన్, గంగారపు సత్యపాల్ పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన మాజీలు..



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :** పంచాయతీ రాజ్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ను శనివారం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ ఎంపీ సోయం బాబూరావులు కలిసారు. ఈ సందర్భంగా ఆత్రం సక్కు మాట్లాడుతూ కాంగ్రెస్ లో చేరిన సందర్భంగా మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఇదే శుభ సందర్భంలో కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావులను సైతం కలిసినట్లు తెలిపారు.

# కౌన్సిలింగ్ సరే, పరివేక్షణ?..




**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :** మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని సిఇఆర్ క్లబ్ వేదికగా హజరైన సింగరేణి కార్మికులకు వారి కుటుంబ సభ్యులకి జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన గత రెండు రోజులుగా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. సింగరేణి సంస్థ అధినేత బలరామ్ ప్రత్యేక చొరవతో అనేకమంది భూములు కోల్పోయిన గిరిజనులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారి ఆదేశాలకు అనుగుణంగా కోల్ బెల్ట్ వ్యాప్తంగా నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తున్న అధికారులకు మాత్రం ఆటంకాలు తప్పడం లేదు.కార్మికుల పిల్లలు చదివిన చదువుకు తగిన సముచిత స్థానం ఇవ్వడం లేదని కార్మిక కుటుంబాలు ఆందోళనలో పడ్డారు. రాజకీయ నాయకులు, యూనియన్ ప్రతినిధుల పుణ్యమాని కొందరు విధులు సక్రమంగా నిర్వహించక పోవడం ఒకటైతే, సంస్థ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారు పెరిగిపోతుండటం బహిరంగంగా కనిపిస్తుంది. పనుల విషయంలో ప్రశ్నించే అధికారుల పై కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడటం, అవసరం లేని పి.ఎం.ఈ విధుల వద్ద కనీసం రాయడంరాని వ్యక్తులను ఏర్పాటు చేసి లక్షలాది రూపాయలను ఇవ్వడం వల్లను సంస్థ నష్టాల బాటలో నడుస్తుంది. కొందరి వల్ల గనులలో నలుగురు చేయాల్సిన పని ఇద్దరు లేదా ముగ్గురు కార్మికులతో చేయడం వల్ల పనిభారం ఒత్తిడికి గురై విధికి గైర్హాజరు అవుతున్న వారు లేకపోలేదు. యూనియన్ నేతలుగా పేరున్న వ్యక్తులు సక్రమంగా విధులు నిర్వహిస్తున్న క్రమంలో కొంతమంది ఐతే పత్రిక వృత్తిని అడ్డు పెట్టుకొని కొందరు శ్రీరాంపూర్, మందమర్రి, గోలేటి వంటి ఏరియాలలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. మందమర్రి ఏరియాలో గని ప్రమాదంలో గాయపడి కన్ను చూపు కోల్పోయిన కార్మికుడు పట్ల కనికరం లేకుండా,నడవాలని స్థితిలో ఉన్న వృద్ధ యూనియన్ నేతలు కూడా వారితో పాటు కొందరు ప్రముఖులు పైరవిలు చెయ్యడం ఆనవాయితీగా మారింది. ప్రముఖ యూనియన్ నేత ఆదేశాలతో ఏకంగా మందమర్రిలో రెండు సి.టైప్ సింగరేణి క్వాటర్స్ అక్రమానికి గురికావడం చూస్తే అర్థం అవుతుంది సింగరేణిలో చేస్తున ఓ న్యాయం బలహీణులకో ఓ న్యాయంగా మారిందని అంటున్నారు యువ కార్మిక లోకం. అయ్యా అధికారులు కాస్త పరివేక్షణ చేయండి.

# గాంధీభవన్ వెలవెల! తెలంగాణభవన్ కళకళ!!

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- నమ్మి వానబోస్తే షార్ట్ ఫిల్మ్ ప్రివ్యూలో పాల్గొన్న కేటీఆర్
- బీఆర్ఎస్ అధికారం మాత్రమే పోయింది
- పోరాట యావ,చేవపోలేదు
- ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలను లేవనెత్తుతాం!



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలు.అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ ఏడాది పాలనలోనే తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మనసు విరిగిందని మళ్లీ అధికారం కేసీఆర్‌కే దక్కుతుందని ఓ సర్వే ప్రతినిధి చెప్పినట్లు కేటీఆర్ చెప్పారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం కాంగ్రెస్ ఏడాది పాలనపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో రూపొందించిన షార్ట్ ఫిల్మ్‌ను ప్రదర్శించారు. నమ్మి వానబోస్తే షార్ట్ ఫిల్మ్ ప్రివ్యూ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సూటిగా, సుత్తి లేకుండా సామాన్యుడి కి అర్థమయ్యే విధంగా ఈ షార్ట్ ఫిల్మ్‌లో స్పష్టంగా చెప్పా-రన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు రగిలిపోతున్నారు అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్య లను లేవనెత-్తుతాం. ప్రజల తరపున ప్రభుత్వంపై తప్పకుండా పోరాటం చేస్తామన్నారు కేటీఆర్. మనకు అధికారం మాత్రమే పోయింది. పోరాట యావ, చేవ పోలేదన్నారు కేటీఆర్. ప్రజల్లో అభిమానం ఏ మాత్రం తగ్గలేదు. పెరిగింది అని కేటీఆర్ స్పష్టం చేశారు. వచ్చే ఏప్రిల్‌తో బీఆర్ఎస్ పార్టీ స్థాపనకు 25 ఏళ్లు పూర్తవుతాయని గత ఏడాది పార్టీకి అత్యంత కఠినమైన సమయమని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు ప్రజలు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీని ఆశ్చర్యకరంగా ఓడించారన్నారు. ఎమ్మెల్సీ కవిత ఐదు నెలలు జైల్లో ఉండటం వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవలేకపోవడం వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై సంవత్సరంలో నే వ్యతిరేకత పెరుగుతోందని రైతుల సమస్యలను ఢిల్లీ వరకు తీసుకెళ్లిన విషయాన్ని తెలిపారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తే ఎలా ఉ ంటుందో తాజాగా జరిగిన ఒక సర్వే గురించి చెప్పారు. సహజంగా ఏ ప్రభుత్వం మీద అయినా మూడు, నాలుగేళ్ల తర్వాత కోపం వస్తది.. తెలంగాణ ప్రజలకు ఓపిక పట్టే గుణం ఉంది. కానీ, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఏడాదిలోనే మనసు విరిగిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో పోరాటాలు చేస్తున్నారో? వీటిని తప్పకుండా కొనసాగించండి. అధికారం కేసీఆర్‌కు దక్కుతుందని సర్వే చెప్పిందని కేటీఆర్ తెలిపారు. గాంధీ భవన్ బోసిపోతుంటే తెలంగాణ భవన్ నిత్యం కళకళలాడుతోందన్నారు కేటీఆర్. లగచర్ల గిరిజన ఆడబిడ్డలు అందరూ వచ్చి తమ కుటుంబ సభ్యులను జైలు నుంచి విడిపించాలని కోరారు. వారి విడుదల కోసం లీగల్ సెల్ బృందం కష్టపడి న్యాయ పోరాటం చేస్తున్నారు. గిరిజన రైతులను బయటకు తీసుకొస్తామని ధైర్యం చెప్పాను అని కేటీఆర్ వివరించారు.

# ఆరోగ్యమే మహా భాగ్యం

- ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.
- సమయాన్నికి భోజనం ఔషధాలు తీసుకోవాలి
- ఎమ్మెల్యే డాక్టర్ వివేక్..



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్:** మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా చెన్నూరు పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ వేదికగా లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించి పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యం అని అన్నారు. మంచి ఆరోగ్యానికి సమ-యానికి ఆహారం తీసుకోవాలని, రోజులో కనీసం ఒకసారైనా కొంత సమయం నడవాలని అన్నారు. అనారోగ్యానికి గురైన సమయంలో వైద్యులు సూచించిన ఔషధాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమాలు జరుగుతున్నాయి అని అందులో భాగంగా వైద్య శిబిరాన్ని చెన్నూరు లో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. లయన్స్ క్లబ్‌లో తనకు తన కుటుంబ సభ్యులకు సభ్యత్వం ఉందని చెబుతూ అందరితో కలిసి సమాజానికి సేవ చేయడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, వైద్య నిపుణులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**అభివృద్దే లక్ష్యం : వివేక్ వెంకటస్వామి**

మందమర్రిమండలం పొన్నారం గ్రామంలో సిసి రోడ్లు, ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ మందమర్రి మండలంలో ఒక కోటి 20 లక్షల ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు అలాగే ఒక కోటి 57 లక్షల ఈ జి ఎస్ నిధులతో పలు అభివృద్ధి పనులు ప్రారంభమైనట్టు గుర్తుచేశారు. అందులో భాగంగానే నేడు పొన్నారంలో 25.89 లక్షలతో సీసీ రోడ్డు, పాఠశాల ప్రహరీ గోడ పనులు ప్రారంభించుకున్నామని అన్నారు. దేశంలో ఏ ఒక్క ప్రభుత్వం చెయ్యని రైతు రుణమాఫీ ఒకే దఫాలో రెండు లక్షల మాఫీ చేసి రైతులకు అండగా నిలిచింది కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతు పక్షపాతి కాంగ్రెస్ అని అన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను జనవరి నుంచి అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలు రూపొందిస్తున్నారని తెలిపారు. అభివృద్దే నా లక్ష్యం అంటూ అభివృద్ధికి అందరం కలిసి అడుగు వేద్దాం అని అన్నారు. అనంతరం పలు వివాహ వేడుకలలో పాల్గొన్నారు ఎమ్మెల్యే వెంట మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, కొమురయ్య, బండి సధనందం, ఇసాక్ చోటు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహంపై చర్చ అవసరమా?

- ప్రజా గాయకురాలు విమలక్క ఆవేదన
- ఎక్కడ విజయం సాధించారని ఈ విజయోత్సవాలు
- ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పాలించడం లేదు
- ఎన్‌కౌంటర్లు లేని తెలంగాణ కోసం పోరాడితే వరుస ఎన్‌కౌంటర్లు



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణ తల్లి విగ్రహంపై చర్చ అవసరమా? అని విమలక్క ప్రశ్నించారు. తెలంగాణ తల్లిపై చర్చ జరగడం బాధగా ఉందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం అంశం ఇప్పుడు రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా నిలిచింది. తెలంగాణ తల్లి విగ్రహంపై ప్రజా గాయకురాలు విమలక్క శనివారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహంపై చర్చ అవసరమా? అని ప్రశ్నించారు. తెలంగాణ తల్లిపై చర్చ జరగడం బాధగా ఉందన్నారు. నిత్యం ప్రజల సమస్యలపై పోరాడుతూనే ఉన్నామన్నారు. ప్రభుత్వాలు ప్రజల కోసం ఆలోచించాలని కోరు కుం టున్నట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పాలించడం లేదన్నారు. ప్రభుత్వంపై నిరసన మొదలైందని అన్నారు ఎక్కడ విజయం సాధించారని విజయోత్సవాలు చేస్తున్నా రని ప్రశ్నించారు. ప్రభుత్వం తన పనితీరుపై సమీక్షించుకోవాలని హితవుపలికారు. ఏం హామీలు ఇచ్చాం! ఏం చేస్తున్నామని ప్రభుత్వ పెద్దలు ఆలోచించాలన్నారు. ఎన్ కౌంటర్లు లేని తెలంగాణ కావాలని పోరాడితే వరుసగా ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలోజరుగుతున్న పరిణామాల పై ప్రభుత్వం సమీక్షించుకోవాలని విమలక్క వ్యాఖ్యలు చేశారు. ఈనెల 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రభుత్వం ఆవిష్కరించనుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం రూపొం దించిన తెలంగాణ తల్లి విగ్రహం దొరసానిలా ఉ ందని తాము అధికారంలోకి రాగానే అసలైన తెలంగాణ విగ్రహాన్ని రూపొందిస్తామని ఎన్నికల్లో చెప్పిన విధంగానే నూతన తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించింది కాంగ్రెస్ సర్కార్. అలాగే విగ్రహ ఆవిష్కరణకు కూడా అంతా సిద్ధమైంది. ఈ విగ్రహా విష్కరణకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆహ్వానించాలని కూడా సర్కార్ నిర్ణయించింది. కాగా తెలంగాణ తల్లి రూపం మార్పు రాజకీయంగా రాష్ట్రంలో చర్చకు దారి తీసింది.

**నూతన విగ్రహం తీరు?**

3 అడుగుల గద్దెపై 17 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి కాంస్య విగ్రహ నమూనాను తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. బంగారు రంగు అంచుతో ఆకుపచ్చ చీర! రెండు చేతులకు ఎరుపు,ఆకుపచ్చ రంగు గాజులు! ఎడమ చేతిలో వరి, జొన్న, మొక్కజొన్న, సజ్జ కంకులు! కాళ్లకు మెట్టెలు, పట్టీలు! మెడలో బంగారపు గొలుసులు! నుదుట రూపాయి కాసంత ఎర్రటి బొట్టుతో నిండైన గ్రామీణ మహిళ రూపంతో తెలంగాణ తల్లి తాజా విగ్రహాన్ని రేవంత్ ప్రభుత్వం రూపొందించింది. సబ్బండ వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ విగ్రహం రూపుదిద్దుకుంది.

# లగచర్లలో భూసేకరణపై పోరు ఆగదు

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఉపనేత కేటీఆర్
- ఈ పోరాటంలో వారికి అండగా ఉంటామని భరోసా!
- భూసేకరణ రద్దు అయ్యే దాకా పార్టీ ప్రజల పక్షాన పోరాటం.
- బాధితులపై పెట్టిన కేసుల్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్!
- వెల్దండలోని రేవంత్ భూములను పరిశ్రమల కోసం తీసుకోండి




**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** లగచర్ల భూసేకరణ బాధితులు తాము ఎదుర్కొంటున్న సమస్యల్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను తెలంగాణ భవన్‌లో కలిసి వివరించారు. కేటీఆర్ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పోరాటంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వేధింపులను మానుకొని బాధితుల డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లగచర్లలో భూసేకరణ రద్దు అయ్యే దాకా బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని, ఈ పోరాటం కొనసాగుతుందని కేటీఆర్ వారితో చెప్పారు. ప్రభుత్వం గిరిజన భూసేకరణ బాధితులపై అన్యాయంగా పెట్టిన కేసులన్నింటినీ భేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసుల ద్వారా బాధిత కుటుంబాలను వేధించడం మానుకోవాలని, ప్రజలకు అండగా ఉ ండాల్సిన ప్రభుత్వం ఇలా చేయడం తగదని విమర్శించారు. వికారాబాద్ జిల్లా ఎస్పీతో టెలిఫోన్‌లో మాట్లాడిన కేటీఆర్, బాధితులపై పెట్టిన అక్రమ కేసుల పేరుతో పోలీసు వేధింపులను నిలిపివేయాలని కోరారు. లగచర్ల బాధితులు చేసిన పోరాటానికి తలవంచి ప్రభుత్వం దిగి వచ్చిందని, నోటిఫికేషన్ రద్దు చేసుకుందన్నారు. కానీ మరోసారి అవే భూములను పారిశ్రామిక కారిడార్ పేరుతో సేకరించడం మానుకోవాలని, నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల అభ్యర్థనల మేరకు నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాల న్నారు. గిరిజన భూములను వదిలి, రేవంత్ రెడ్డి కుటుంబానికి చెందిన వెల్దండలో ఉన్న 500 ఎకరాల భూములను సేకరణ చేసి పరిశ్రమల కోసం ఉపయోగించాలన్న కేటీఆర్, గిరిజనుల భూములు గుంజుకోవడం రేవంత్ దుర్మార్గానికి నిదర్శనమని మండిపడ్డారు. జైల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి వంటి వారి తరపున, అక్రమంగా కేసులతో జైల్లో ఉన్న బాధితుల తరపున, భారత రాష్ట్ర సమితి న్యాయపోరాటానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కురేవంత్ రిక్వెస్ట్!

మొదటిపేజీ తరువాయి..

కూడా ఏనాడూ ఇంట్లో కూర్చోలేదని సంవత్సర కాలంగా కేసీఆర్ ఇంట్లో కూర్చోవడం కరెక్ట్ కాదని అన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష స్థానం ఖాళీగా ఉండటం మంచిది కాదని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడి పాత్ర పోషించి ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలని సూచించారు. ఈ విషయంలో కేసీఆర్ ఇప్పటికైనా ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. ఆయన ఫామ్‌హౌస్‌లో కూర్చొని ఒక గాలి బ్యాచ్‌ను బయటకు వదిలారు. వాళ్లు పిచ్చి పిచ్చిగా అరుస్తూ రోడ్లమీద తిరుగుతున్నారని విమర్శించారు. తాము చేసే అభివృద్ధిని ఆ గాలి బ్యాచ్ అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని అన్నారు.

# కోర్టుకు 'తెలంగాణ తల్లి' వివాదం!

మొదటిపేజీ తరువాయి..

జరుగుతున్న దాడిగా భావిస్తోంది తెలంగాణ సమాజం అంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ నా కోటి రతనాల వీణ అని మహాకవిదాశరధి అన్నట్టుగానే నాడు ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నేతృత్వం లో అనేక మంది మేధావులు,తెలంగాణ ఆత్మబంధువుల సమక్షంలో ఉద్యమ కాలంలో రూపుదిద్దుకున్న తెలంగాణ తల్లిని కేసీఆర్ గారి మీద రాజకీయ కక్షతో తెలంగాణ మీద ఈసమెత్తు కూడా అవగాహన,సోయి లేని వ్యక్తి నేడు కుట్రలు చేయడాన్ని తెలంగాణ సమాజం ఖండిస్తుందని పిల్ వేశారు. తెలంగాణతల్లి విగ్రహంలోమార్పులు చేయకుండా, డిసెంబర్ 9న మార్చిన విగ్రహం ప్రతిష్టను ఆపాలని ప్రముఖ రచయిత జూలూరి గౌరీ శంకర్ నేతృత్వంలో అనేక మంది మేధావులు హైకోర్టు లో పిల్ వేశారు.

# స్థానిక సమరానికి సర్వం సన్నద్ధం

మొదటిపేజీ తరువాయి..

పంచాయతీలు, 2268 వార్డులు ఉన్నాయి. వార్డు సభ్యులుగా, సర్పంచులుగా గెలుపొందే లక్ష్యంగా పనిచేస్తున్నారు. నోటిఫికేషన్ రావడమే తరువాయిగా అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గ్రామ పంచాయతీ సర్పం చుల పదవీకాలం ముగిసి పది నెలలవుతోంది. ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. అదే క్రమంలో మండల పరిషత్, జిల్లా పరిషత్ సభ్యుల పదవీ కాలం జూలైలో ముగిసింది. దాదాపు ఐదు నెలలవుతోంది. జనవరితో మున్సిపల్ కౌన్సిల్ పదవీకాలం కూడా ముగియనుంది. పూర్తిగా స్థానిక సంస్థల ఎన్నికలే వరుసగా ఉండడంతో ఎన్నికల వాతావరణం కనిపిస్తోంది.

**ప్రభుత్వ పథకాలే ప్రచారాస్త్రంగా కాంగ్రెస్**

కాంగ్రెస్ పార్టీ నేతలు తమ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో పట్టు సాధించేదిశగా సిద్ధమవుతోంది జిల్లాలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిపై స్థానిక ఎన్నికల ప్రధాన భాధ్యత ఉండే అవకాశం ఉంది. మ-రోవైపు కాంగ్రెస్‌లోని నేతలు పోటీకి ఎవరికి వారే సిద్ధం అవుతున్నారు. పదేళ్ల తరువాత కాంగ్రెస్ అధికారంలోకి రావడం ద్వారా ఆశావహులు పదవులను అందిపుచ్చుకోవాలనే తాపత్రయంతో ఉన్నారు. రిజర్వేషన్లు అనుకూలిస్తే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలుగా పోటీ చేసేందుకు సిద్ధం అవుతున్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో మెజార్టీ సీట్లు సాధించాలనే లక్ష్యంగా ఉన్నారు.

**ప్రభుత్వ వైఫల్యాలే బీఆర్ఎస్ ఆయుధం..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదవుతున్నా జిల్లాలో ఎలాంటి అభివృద్ధి లేదనీ, ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యం చెందారని బీఆర్ఎస్ నేతలు ప్రచారం మొదలు పెట్టారు. వీలైన సందర్భాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో పదవీ కాలం ముగిసిన స్థానిక సంస్థల్లో మెజార్టీగా బీఆర్ఎస్ ప్రతినిధులే ఉన్నారు. ఈసారికూడామాజీ ప్రజాప్రతినిధులు మళ్లీ బరిలో నిలవడానికి సిద్ధం అవుతున్నారు. రిజర్వేషన్లు ఎలా ఉన్నా తమ కుటుంబ సభ్యులనే బరిలో నిలిపే విధంగా సిద్ధం అవుతున్నారు.

**స్థానిక ఎన్నికలపై బీజేపీ ప్రధాన దృష్టి**

కరీంనగర్ జిల్లాలో బీజేపీ నేతలు స్థానిక ఎన్నికలపై దృష్టి సారించారు. కరీంనగర్ ఎంపీగా కేంద్ర హోం సహా-యమంత్రిగా బండి సంజయ్ ప్రాతినిథ్యం వహిస్తున్నారు. బండి సంజయ్ స్థానిక ఎన్నికలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. తన ఎన్నిక కోసం సహకరించిన నేతలను గెలిపించుకునే లక్ష్యంగా పనిచేస్తారనే చర్చ సాగుతోంది. ఇంతకుముందు వేములవాడ సిరిసిల్ల మున్సిపాలిటీతో స్థానిక సంస్థల్లోనూ కొన్ని స్థానాల్లో గెలుపొందారు. ఈ సారి మెజార్టీగా గెలుపొందాలని భావిస్తున్నారు.


printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

ఆదివారం 8-12-2024





## ఎరిక్షన్ బాబు పుట్టినరోజు సందర్భంగా చెంచు గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు షేక్ మాబు





పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 7.

ప్రకాశం జిల్లా, ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి. ఎ రీ క్షన్ బాబు పుట్టినరోజు సందర్భంగా దోర్నాల మండలంలోని పనుకుమడుగు గిరిజన గూడెంలో తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు షేక్.మాబు ఆధ్వర్యంలో 50 మంది గిరిజన కుటుంబాలకు దుప్పట్లు శనివారం పంపించేశారు.ఈ సందర్భంగా ఎస కె. మాబు మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి. ఎరిక్షన్ బాబు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, కోరుకుంటూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దోర్నాల మండల దేశం పార్టీ మైనార్టీ నాయకులు మౌలాలి, రఫీ, ఖాన్, తుమ్మల్, టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న గుడిపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు కాంపౌండ్ గోడలు లేక చెత్త చెదారమంతా స్కూల్లోనే





పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 7.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, చిన్న గుడిపాడు గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల కర్నూల్ గుంటూరు రోడ్డు సమీపంలో ఉన్నటువంటి స్కూలుకు కాంపౌండ్ గోడలు లేకపోవడంతో స్కూలు ఆవరణలో చెట్లు,చెత్త, ఉండడంతో విషపూరితమైన పాములు, తేలు, కాళ్ల జెర్రు, కనపడడంతో పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మరియు రోడ్డు దాటుటకు పిల్లలు వచ్చి పోయే వాహనాలు తగ్గుతాయని పిల్లలు భయపడుతున్నారు. ఎప్పుడు ఏమి జరుగుతుందోతెలియదు. కావున సంబంధిత అధికారులు వెంటనే ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా. భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు దుగ్గంపూడి. తిరుపతిరెడ్డి. ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. స్కూలుకు సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి స్కూలుకు ప్రహరీ కాంపౌండ్ గోడను, నిర్మించి, చెట్లు లేకుండాచదరం గా చదును చేయాలని తిరుపతి రెడ్డి ఒక ప్రకటనలో అధికారులనుకోరారు.

## లార్డ్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు వయోజన విద్య కేంద్రాలు ప్రారంభం




పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 7.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలంలో 5 వయోజన విద్య కేంద్రాలను లార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సేవా భారత్ సహకారంతో,మండల కేంద్రమైన పెద్ద దోర్నాలోని సుందరయ్య కాలనీలో సేవాభారత్ డిస్టిక్ కో ఆర్డినేటర్ ఆనంద్ పాల్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లార్డ్ స్వచ్ఛంద సేవ సంస్థ డైరెక్టర్ శ్రీమతి ఆవుల.కళ్యాణి మాట్లాడుతూ విద్య ప్రతి ఒక్క మహిళలకు తప్పనిసరిగా చదువుకోవాలని అన్నారు. ప్రతి గృహిణి చదువుకోవటం వలన తమ పిల్లలను కూడా చదువు బాటలో నడిపించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. కోఆర్డినేటర్ ఆనంద్ పాల్ మాట్లాడుతూ వయోజన విద్యా కేంద్రా లు ఒక సంవత్సరం మాత్రమే నిర్వహించబడును అన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వయోజన విద్యా కేంద్రానికి వచ్చి అక్షర జ్ఞానం నేర్చుకోవాలని అన్నారు. అక్షర జ్ఞానం ఉంటే దేనినైనా సాధించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో యానిమినేటర్లు కోడి.సంధ్య, పి.సౌజన్య, కే. స్వాతి,ఎస్. బుజ్జి, కె.జెస్సి కళ, టి.అనూష,తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం అవమానించిన గుర్తు తెలియని దుండగులను శిక్షించాలి





ఎమ్మిగనూరు నీలిగిరి వార్త (7 డిసెంబర్)

వైయస్ఆర్ సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కూడలి నందు రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని అవమానించిన గుర్తు తెలియని దుండగులను శిక్షించాలని ఎమ్మిగనూరు పట్టణ సిఐ గారికి వైయస్ఆర్ సిపి శ్రేణులు ఫిర్యాదు చేసి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైయస్ఆర్ సిపి వీరశైవ లింగాయత్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వై రుద్ర గౌడ్ , మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, పట్టణ అధికార ప్రతినిధి సునీల్ కుమార్, కౌన్సిలర్ నాగేషప్ప, ఎమ్మిగనూరు మండల ఎంపీపీ కేశన్న, కోటేకల్ సర్పంచ్ లక్ష్మన్న మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణం నందు మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గుర్తుతెలియని వ్యక్తులు అవమానించడం జరిగింది ఇలాంటి హేయమైన చర్యలను ఖండిస్తున్నాము మహనీయుల విగ్రహాలను అవమానించడం చాలా బాధాకరమని ఈ దుశ్చర్యకు పాల్పడిన దుండగులను పోలీసు వారు వెంటనే పట్టుకుని విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మిగనూరు పట్టణ సిఐ ఫిర్యాదు చేయడం జరిగిందని అలాగే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పాలాభిషేకం చేశామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో, మాజీ రాష్ట్ర షాప్ నెట్వర్క్ చైర్మన్ మాచాని వెంకటేష్, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ యు కె రాజశేఖర్, కౌన్సిలర్లు ఖాసిం బెగ్, శివ ప్రసాద్,నీలకంఠ, ఇన్చార్జిలు మాధవస్వామి, సోమేశ్, చంద్రశేఖర్, వడ్డే వీరేష్,సయ్యద్ ఫయాజ్,అల్తాఫ్, గురువ మాభాష, గడ్డం అంజి,బసరకోడు రమేష్, డిష్ రఫిక్, హనీఫ్, షేక్ చాంద్, వినయ్ రెడ్డి, మల్లికార్జున, ప్రకాష్ రెడ్డి, సూర్య ప్రకాశ్ రెడ్డి, మల్లికార్జున, వీరారెడ్డి, చంద్రశేఖర్, నబి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి ఆణిముత్యాలు

### విద్యార్థులకు క్రమశిక్షణతో మెలిగాలి

### తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలి

### - ఎం.ఈ.ఓ బి.మస్తాన్ నాయక్.





పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 7.

ప్రకాశం జిల్లా,పెద్దదోర్నాల మండలం, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం( మెగా పి టిఎం ), ప్రధానోపాధ్యాయుడు ఎస్. వి.నారాయణరెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం.ఈ.ఓ బి. మస్తాన్ నాయక్ ., మెడికల్ ఆఫీసర్ యాగ్నిక్, ఖాదర్ వలీ, ఏ.ఎస్.ఐ.నాగరాజు, ఉపాధ్యాయులు, డ్రగ్ కు వ్యతిరేకంగా సే నోట్ డ్రగ్ పోస్టర్ ను అధికారులు, టిడిపి కూటమి నాయకులతోకలిసి ఆవిష్కరించారు. ఎం.ఈ.ఓ. బి. మస్తాన్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులను క్రమశిక్షణతో కూడిన అలవాట్లు, విద్యను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులే నేర్పించాలని అన్నారు, నాణ్యమైన విద్య విధానాన్ని, నేటి విద్యార్థులే రేపటి ఆణిముత్యాలని, వారిని సరైన మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పైన ఉందన్నారు. ప్రధానోపాధ్యాయుడు ఎస్. వి. నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంఉన్నత పాఠశాలలో నాణ్యమైన విద్యను ఉపాధ్యాయుల చేత విద్యార్థులకు అందిస్తున్నామన్నారూ.విద్యా ప్రమాణాలనుఅందిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజనము మెన్ ప్రకారమే విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు, విద్యతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణిస్తున్నారని అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పాఠశాలకు,మంచి పేరు తీసుకు రావాలని విద్యార్థుల కు సూచించారు. అనంతరము విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు,విద్యార్థులకు తదితర అంశములపై పోటీలు నిర్వహించామన్నారు. పోటీలలో గెలుపు పొందిన వారికి విద్యా ప్రగతి కార్డు ఎం.ఈ.ఓ. బి. మస్తాన్ నాయక్ చేతులు మీదుగా పంపించేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, వల్లభనేని కాశయ్య, ( లాయర్), దూదేకుల సేవా సంఘం అధ్యక్షులు, దూదేకుల. దర్గయ్య, ఎక్కంటి. మల్లారెడ్డి, ఉపాధ్యాయులు వి.నాగమూర్తి, ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. వీరందరికీ మధ్యాహ్నం భోజనం కార్యక్రమం నిర్వహించారు.

## దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో వరుసగా రెండు పర్యాయాలు 12 సార్లు 12 ప్రసవాలు

### 24 గంటల్లో 12 ప్రసవాలు

### అద్భుతంగా ప్రభుత్వ ఆసుపత్రి పనితీరు

### పేద ప్రజలకు ఏర్పడుతున్న నమ్మకం

### ప్రైవేటు ఆసుపత్రిలో వైపు కన్నెత్తి చూడని గర్భిణీలు

### యూనిటీగా ప్రభుత్వ వైద్యుల పనితీరు

### మహిళా డాక్టర్లతో సాధారణ సిజరిన్ డెలివరీలు

### ఎక్కువ శాతం సాధారణ డెలివరీ కి కృషి

### వైద్యుల బృందాన్ని అభినందిస్తున్న బాలింతల

### తల్లిదండ్రులు భర్తలు బంధువులు

### వైద్యం పేద ప్రజలకు ముంగిట అందుబాటులోకి





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్ లో ఒకేరోజు 12 ప్రసావాలు జరిగాయి .6.12.2024, ఉదయం 9 నుండి 7.12.2024,9 వరకు,డ్యూటీ డాక్టర్ స్త్రీల వైద్యానిపుణురాలు డాక్టర్ కన్యాకుమారి మరియు మత్తు వైద్యులు డాక్టర్ రవిప్రకాష్, ఇతర స్టాఫ్ నర్సులా పర్యవేక్షణ లో ఈ ప్రసావాలు జరిగాయి, మొత్తం 12 లో, 7 సాధారణ ప్రసావాలు కాగా, 5 ఆపరేషన్ ద్వారా చేయడం జరిగింది. తల్లులు పిల్లలు అందరు క్షేమంగా ఉన్నారని హాస్పిటల్ సూపరిండంట్ డాక్టర్ మంగ్త నాయక్ తెలియచేయడం జరిగింది.

## మాదారంలో డా. బి.ఆర్. అంబేద్కర్‌కి 68వ వర్ధంతి నివాళులు

నీలగిరి వార్త/ జిన్నారం



మాదారం గ్రామపంచాయతీ మరియు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ గ్రామ అధ్యక్షులు: బోడపట్ల సంపత్ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్త్రీల హక్కుల జనద్ధారకుడు, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా,, బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతిని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, జ్ఞాన జ్యోతులు వెలిగించి, ఘనంగా నివాళు లు అర్పించిరు. వారు ఈ దేశానికి, దేశ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్: శ్రీమతి సరిత – సురేందర్ గౌడ్, గ్రామ కార్యదర్శి: యం.నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు: కే. రాజు గౌడ్, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నిర్మాణ కార్యదర్శి దద్దరత్న కె. అంబదాస్ పటన్ చెరువు నియోజకవర్గం విద్యార్థి జేఏసీ నాయకులు: ఎస్.విజయ్ గౌడ్ టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు: జి.గణేష్ యల్.అరేందర్ గౌడ్, ముదిరాజ్ నాయకులు: జలుగరి మల్లేష్, టి.రామకృష్ణ మాచబోయిన ఆంజనేయులు, జలుగరి శ్రీనివాస్,యం.సుదర్శన్ ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ (మాజీ) గ్రామ అధ్యక్షులు: అరబ్ గూడెం రాజు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ కార్యదర్శి: కాసాల సోలి, విట్టల్, బాలయ్య, శ్రీనివాస్, నరేష్, అరుణ్, కిష్టంగారి రాజు, కారోబార్: నర్సింగ్ రావు, నల్తురి దుర్గయ్య బేగరీ కుమార్ పాల్గొన్నారు. తాజా మాజీ సర్పంచ్: సురేందర్ గౌడ్ మాట్లాడుతూ... అంబేద్కర్ గారు విద్యా, వైద్యం, ఉపాధి ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని అన్నారు కానీ ఇప్పుడు ప్రైవేట్ సంస్థల చేతుల లోకి వెళ్లిందని అన్నారు. కార్యదర్శి నవీన్ కుమార్: మాట్లాడుతూ... ఆడ మగ అనే తేడా లేకుండా కులం మతం జాతి అనే విభేదాలు లేకుండా రాజ్యాంగాన్ని రాసిన గొప్ప వ్యక్తి మహానీయుడు డా,,బి.ఆర్.అంబేద్కర్ గారు అని అన్నారు. రాజు గౌడ్: మాట్లాడుతూ... ఏ కులం జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు ఇవ్వాలని భారత రాజ్యాంగంలో డా,,బి.ఆర్. అంబేద్కర్ గారు ఏప్పుడో రాసి పెట్టినారు కానీ ఏ ప్రభుత్వం వచ్చినా దాన్ని అమలు చేయకుండా బీసీలకు తీరని అన్యాయం చేయడం జరిగింది. ఇప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వం కులగనను చేపట్టింది. ఏ కులం జనాభా ఎంత ఉందో వారికి అంతా అంత వాటను అన్ని రంగాలలో ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## వెంకటేశ్వరా స్వామికి సాల గ్రామధారణ

### కళ్యాణం,ప్రత్యేక పూజలు నిర్వహించిన బాలకృష్ణ దంపతులు



నేరేడ్ మెట్ , డిసెంబర్ 07(నీలగిరి వార్త ప్రతినిధి )

సైనిక్ పురి వినోభా నగర్ లోని శ్రీ వెంకటేశ్వరా స్వామి స్వామి వారికి సాలగ్రామ మాలా ధారణతో పాటు హెూమం, అభిషేకం, కళ్యాణం ను జరిపించ బడిందని బాలకృష్ణ కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. వెంకటేశ్వరా స్వామి కళ్యాణం భక్తులు అంగరంగ వైభావంగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వాయించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆలయంలోని వివిధ దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు చేసారు.

## "ప్రజాపాలన విజయోత్సవాలు




దమ్మాయిగూడ నీలగిరి వార్త ప్రతినిధి జంగిలి శివకుమార్

దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య సిబ్బంది అందరికి %రా% కిట్స్ ఇవ్వడము జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ చైర్ పర్సన్ శ్రీమతి వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్,వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీమతి %గా%.నాగమణి,మున్సిపల్ మేనజర్ %గా%.వెంకటేశం, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఫరూక్ నగర్ మండలం బి యస్ పి పార్టీ అధ్యక్షుడు కమ్మదనం గ్రామానికి చెందిన శివగల్ల ఆంజనేయులు

షాద్ నగర్ నీలగిరి వార్త



ఏ సమాజానికైతే చరిత్ర ఉండదో ఆ సమాజం ఎప్పటికి చరిత్రను నిర్మించలేదు. ఎందు కంటే?చరిత్ర ప్రేరణను ఇస్తుంది ప్రేరణతో జాతి జాగృతమవుతుంది,జాగృతం నుండి ఆలోచన, ఆలోచన నుండి బలము.. బలము నుండి శక్తి, శక్తి నుండి పోరా టం , పోరాటం నుండి అధికా రము వస్తుంది. బి యస్ పి ప్రతి చోట అధికారం లోకి రావాలి అంటే బహుజనులు అందరు ఏకం కావాలి అని అందరికి పిలుపును ఇచ్చాడు.బిఎస్పి ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు మీ శివగళ్ల అంజనేయులు.జై భీమ్,జై భారత్, జై బీయస్పి.

## కోడాముంజ మహేందర్‌కు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

భీమదేవరపల్లి మండలం నీలగిరి వార్త న్యూస్ :



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ప్రజా సంఘాల నాయకులు దళిత సంఘాల నాయకులు దళిత పారిశ్రామికవేత్త కోడాముంజ మహేందర్ గారికి శనివారం రోజున సన్మానం జరగడంతో హ ర్షం వ్యక్తం చేశారు .మాదిగ జాతిలో పుట్టి అతి దరిద్రరే ఖకు దగ్గర్లో ఉన్నటువంటి కొదు ముంజ మహేందర్ కుటుంబం పూట గడవని పరిస్థితిలో ఉన్న సమయంలో మహేందర్ వల్ల బావ సహాయం తో నంగు నూరులో వెల్డింగ్ షాప్‌లో వర్కర్‌గా చేరి అక్కడి నుంచి కరీంనగర్లో జగిత్యాల్లో వ్యవసాయ పనిముట్లు చేస్తూ తన కుటుంబాన్ని పోషించి కొనడం జరిగింది అదే సమయంలో తన తమ్ముని పాలిటెక్నిక్ ఉన్నంత చదువులు చదివించి సాఫ్ట్వేర్ ఉద్యోగా తయారు చేయడం జరిగింది అదే విధంగా ఇంకా వర్క్ షాప్‌లో కూలిగా ఎంత కాలం పని చేయాలని ఒక ఆలోచనతో హుస్నాబాద్‌లో 5000 రూపాయలు తోని వెల్డింగ్ షాపు పెట్టుకొని వ్యవసాయ పనిముట్లు మరియు ట్రాక్టర్ ట్రీలలు వాటర్ ట్యాంకులు తయారు చేసుకుంటూ తన జీవితంలో ఒక పరిశ్రమికవేత్తగా ఎదగాలని హైద రాబాద్ జీడిమెట్లలో రోటవేటర్ తయారీ కంపెనీ పెట్ట డం జరిగింది అదేవిధంగా వాయుమం చేసే మిషనేర్స్ తయారుచేసి తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలకు సప్లై చేయడం జరిగింది గత వారం రోజుల క్రితం బిక్కి సంస్థ టీ హబ్ లో ఉత్తమ పరిశ్రమికవేత్తగా అవార్డు ఇవ్వడం జరిగింది వ్యవసాయ పనిముట్లు వాయమా మిషినర్స్ కంపెనీ పెట్టడం వల్ల కొంత మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన మహేందర్ అన్నగారికి ఆర్థిక శుభాకాం క్షలు తెలియజేస్తూ ఇక ముందు ఇంకా పెద్ద పరిశ్ర మికవేత్తగా ఎదగాలని ఇక్కడి మండల ప్రజా సంఘ నాయకులు కొనియా దారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎస్సై ముల్క నూరు సాయి బాబు జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య మరియు ఎమ్మార్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకట స్వామి మాదిగ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పాల ప్రకాష్ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కన్న సుధాకర్ ఎమ్మార్పీఎస్ నాయకులు రేణిగుంట్ల బిక్షపతి వంగర మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు గజ్జల రమేష్ కండె రమేష్ కంది చక్రపాణి కంటే సంజీవ్ కదారి బాబు అంబాల చక్రపాణి కొమ్ముల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

నీలగిరి వార్త మెదక్ జిల్లా బ్యూరో డిసెంబర్



మెదక్ పట్టణంలో గల స్థానిక గోల్కొండ వీధిలో బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం కార్యవర్గ సభ్యులు గిద్దకింది ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో భాగంగా బాబు జగ్జీవన్ రావ్ సంఘం కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలు ఎనలేనివనీ ఆయన చేసిన సేవలు వెలకట్టలేని అహర్నిశలు అని ఆయన అన్నారు.అలాగే ఆయన బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో పోరాటం చేసారన్నారు. ఆయన చదువుకునే రోజుల్లోనే ఎన్నో ఒడీ దుడుకులను సవాళ్ళను ఎదుర్కొని రాజ్యాంగం రాసేంత స్థితికి చేరాడు అంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చాలా గొప్ప అతిషయోక్తి కాకుండా ప్రపంచ దేశాల్లో కూడా స్థానం సంపాదించు కున్నా రంటే అది మనమందరం గర్వించదగ్గ విషయం ఆ మహనీయునీ కోసం ఎంత చెప్పిన తక్కువే అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గోల్కొండ వీధి అంబేద్కర్ కార్యవర్గ నాయకులు బంజపల్లి సిద్దిరాములు, అయితారం ప్రభాకర్, బోడెల్లిగారిలక్ష్మణ్,కసాపురం అరవింద్, గంటని రాజు,చిన్నా రోళ్ల లక్ష్మణ్,చిరంజీవితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలకు గురైన 47 మంది బాధితులకు ఊరట



### రూ. 3 లక్షల 60 వేల రికవరీ చేసిన నేరేడ్మెట్ సైబర్ పోలీసులు

మల్కాజిగిరి నీలగిరి వార్త ప్రతినిధి

మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని నేరేడ్మెట్ లోన సైబర్ మోసాలకు గురి అయిన 47 మంది బాధితులకు సంబంధించిన సుమారు 3,60,000/– రూపాయలను బాధితులు మోసానికి గురైన అతి తక్కువ కాలంలో సైబర్ పోర్టల్ లో నమోదు చేయడం వలన నేరేడ్మెట్ పోలీసులు వెంటనే లీగల్ ప్రాసెస్ ద్వారా పట్టి సొమ్మును గుర్తించి గౌరవ కోర్టు ద్వారా వారికి తిరిగి ఎకౌంట్కి రిఫండ్ అయ్యే విధంగా ప్రాసెస్ చేయడం జరిగినది. దానికి సంబంధించి ఆర్డర్స్ కాపీలను శనివారం నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ నందు వారికి పిలిచి ఇవ్వడం జరిగినది. సైబర్ మోసాలకు గురి అయ్యి రికవరీ అందుకున్న బాధితులు ఎంతో సంతోషపడ్డారు. సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే స్పందించి సైబర్ పోర్టల్ కి గాని లేదా 1930 నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ పి సందీప్ కుమార్, ఎస్సైలు రమేష్, సైదులు పాల్గొనడం జరిగింది. మనీ రికవరీ కావడానికి పనిచేసిన నేరేడ్మెట్ సైబర్ క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ కాంతయ్య , నాగ లత మరియు కోర్ట్ కానిస్టేబుల్ గౌతమ్ ని అభినందించడం జరిగినది.

## కొండమల్లేపల్లి మండలంలో సారా బెల్లం పట్టిక పట్టివేత

దేవరకొండ నీలగిరి వార్త



ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ దేవరకొండ ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండల పరిధిలోని కేశ్య తండా, మేగ్లాతండా, కొండమల్లేపల్లి లో నిర్వహించిన దాడులలో ట14) లీటర్ల సారాయి ట252ఊ కేజీల బెల్లం ట40ఊ కేజీల పట్టికను స్వాధీనం పరుచుకున్నామని తెలిపారు ఈ ఘటనలో సంబంధం కలిగిన నలుగురు నిందితులను అదుపులో తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా తయారుచేసిన అమ్మిన రవాణా చేసిన కఠిన చర్యలు తప్పు అని తెలిపారు. మొదటి తప్పుగా కేసులు నమోదు చేస్తామని రెండవసారి మూడవసారి ఇదేవిధంగా వ్యాపారం నాటు సారా తయారీలో పట్టుపడితే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఏ నరసింహ, సాగర్, కృష్ణ, వేణుగోపాల్, రాము, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కొర్ర రాంసింగ్ నాయక్

దేవరకొండ నీలగిరి వార్త



యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన దేవరకొండ మండలంలోని మైనంపల్లి కోర్ర తండాకు చెందిన కోర్ర రామ్ సింగ్ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియ జేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ గత 2 నెల లుగా ఆన్లైన్ లో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలో 5700 ఓట్లతో గెలిచి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనట్లు 4వ తేదీన వెలువడిన ఫలితాల్లో తెలి పారు. గతంలో విద్యార్థి సంఘంలో చురుకైన పాత్ర పోషించిన రాంసింగ్ ఎన్ ఎస్ యు ఐలో జాతీయ స్థాయికి ఎదిగారు. తరువాత యువజన కాంగ్రెస్ లోను రాష్ట్ర ప్రదాన కార్యదర్శి గా పనిచేసారు. గతంలో ప్రతిపక్ష పార్టీలో ఉన్నప్పుడు బీఆర్ యెస్ పార్టీపై అనేక ఉద్యమాలు చేశారు. యూవజన కాంగ్రెస్ జాతీయ స్థాయిలో నిర్వహించిన కార్యక్రమంలో ఢిల్లీలో అనేక కార్యక్రమంలో పాల్గొన్నారు .మిర్యాలగూడ, దేవరకొండ, మక్తల్, నారాయణా పేట. సత్తుపల్లి. మునుగోడు, నియోజక వర్గాలకు ఇంచార్జి గా పనిచేసారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలో నల్గొండ పార్లమెంట్ ఇంచార్జి గా పనిచేసారు. మొదటి నుంచి దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్‌కి ప్రియ శిష్యు డిగా. అత్యంత నమ్మక స్థుడిగా పేరును సం పాదిం చారు. అయితే మొన్న జరిగిన యు వజన కాం గ్రెస్ ఎ న్ని క ల్లో నల్గొండ జిల్లా అధ్యక్షుడి గా పోటీ చేసి 5700 ఓట్లతో ద్వితీయ స్థానంలో నిలిచారు. కాగా రాంసింగ్ నాయక్ సతిమతి మొన్నటి వరకు మైనంపల్లి ఎంపీటీసీగా కొనసాగారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యేలు బాలునాయక్ జయవీర్ రెడ్డి. బత్తుల లక్ష్మారెడ్డి.డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు సదాశివపేటలో ఘన నివాళులు

### - తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సుక్కల్ల నాగరాజు






నీలగిరివార్త, సంగారెడ్డి ప్రతినిధి:

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68.వ, వర్ధంతి సందర్భంగా సదాశివపేట పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలతో నివాళులర్పించిన తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సుక్కల్ల నాగరాజు. ఈ సందర్భంగా సుక్కల్ల నాగరాజు మాట్లాడుతు డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ ఎన్నో త్యాగాలతో తన కుటుంబ సభ్యులను కోల్పోయి త్యాగాలతో వ్రాయబద్ధ రాజ్యాంగం అన్నారు. ఈ కార్యక్రమం లో కిష్టపురం రాజు, ఎమ్ఎస్పి మండల అధ్యక్షులు కోలుకుందే మోహన్, మారేపల్లి రమేష్, నిజాంపురం మాణిక్, మారేపల్లి సాయి కుమార్, మారేపల్లి మల్లేశం, సూర్ణ రాజు, తుడుం సతీష్, దేవరాజు, గోపాల్ పాల్గొన్నారు.

## మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

### మాజీ కౌన్సిలర్ మేకల రవి, పట్టణ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్

మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ మేకల రవి, పట్టణ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పీడిత కులాల కోసం ఆయన చేసిన పోరాటం ఎనలేనిది బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కష్టపడ్డ గొప్పమానవతావాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరి వాడు ఆయన చేసిన సేవలు మరువలేనివీ అని కొనియా దారని వారు అన్నారు. ప్రపంచంలోనే ఉన్నత స్థాయికి ఎదిగిన మహనేత నేటితరం యువత ఆయన్ని ఆదర్శ%శీ%గా తీసుకోవాలన్నారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ మ్యాకల రవి కాంగ్రెస్ పార్టీ మెదక్ పట్టణ జనరల్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్,మెదక్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ అమీర్,మైనారిటీ మెదక్ జిల్లా జనరల్ సెక్రెటరీ సుఫీఎస్టీ సెల్ మెదక్ పట్టణ అధ్యక్షులు దేవిసింగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు,బాలరాజు,ప్రభాకర్ అయితారం ప్రభాకర్,అల్లూరి కృష్ణ,ఏసు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ పట్టణంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ నియోజకవర్గం లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం విస్తృతంగా జరుగుతుందని నియోజకవర్గ ఇన్చార్జి వస్కుల కృష్ణయ్య అన్నారు. దేవరకొండ లో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించాలని .టీడీపీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రం లో సభ్యత నమోదును కొనసాగిస్తున్నమన్నారు , రూ.100 తో సభ్యత్వం పొందితే రెండేళ్ల పాటు రూ.5 లక్షల ప్రమాద భీమా పొందవచ్చని పేర్కొన్నారు, కార్యకర్తలకు పిల్లలు ఉంటే వారి విద్యాభ్యాసం పార్టీ చూసుకుం టుందన్నారు అనేక సంక్షేమ కార్యక్రమాలు పార్టీ కార్యకర్తల కోసం అమలు చేస్తున్నట్లు చెప్పారు , కార్యకర్తలు లేదా వారి కుటుంబ సభ్యులు ఉపాధిని పొంది వారి కాళ్ళపై వాళ్లు నిలబడేలా పార్టీ ఎంపవర్మెంట్ విభాగం ద్వారా నైపుణ్య శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుంది అని చెప్పారు.ప్రజలంతా పార్టీ సభ్యత్వం పొంది అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు , ఈ కార్యక్రమం లో దేవరకొండ మండల మాజీ అధ్యక్షుడు గార్లపాటి శ్రీనివాస్,చందంపేట మండల మాజీ ప్రధాన కార్యదర్శి దొడ్డి శ్రీను, బొడ్డుపల్లి రామాచారి, టీఎన్ఎస్ఎఫ్ నల్గొండ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు వస్కుల రాజేష్,రంగయ్య ,మధు ,కనకమ్మ తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ శ్రీ శ్రీ బీరప్ప దేవాలయం నందు అయ్యప్ప స్వామి మహా పడిపూజ పాల్గొన్న పరిగి నియోజక వర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

గురువారం రోజున మాన్య శ్రీ అరుణ్ గురుస్వామి శిష్యులు శ్రీ శ్రీ శ్రీ పవన్ గురుస్వామి కరకమలముచే సూర్న శ్రీశైలం కురుమ గురు స్వామి నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడిపూజ కార్యక్రమం పాపిరెడ్డి కాలనీ శ్రీ శ్రీ శ్రీ బీరప్ప దేవాలయం నందు జరిగినది .ఈయొక్క కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో క్రమశిక్షణతో జీవించాలని అన్నారు. అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు అందరి మీద ఉండాలని దేశ ప్రజలందరూ ఆయు రారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని అని అన్నారు. అయ్యప్ప స్వామి మాలాధారణ స్వాములతో పాటుగా శేరిలింగంపల్లి జాతీయ భవన నిర్మాణ సంక్షేమ సంఘం అధ్యక్షులు అనంతయ్య, శేరిలింగంపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు అందేల సత్యనారాయణ యాదవ్, నరేష్, కృష్ణ, అశోక్, రాజు శెట్టి కురుమ అసెంబ్లీ నాయకులు,భక్తులు కురుమ సంఘం కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇందిరా అనాధవృద్ధాశ్రమం లోహరీకిషన్ జ్ఞాపకార్థం వృద్ధులకు దుస్తుల పంపిణీ



మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:డిసెంబర్ 7

మునగాల:మండలకేంద్రానికి చెందిన ప్రముఖ పాత్రికేయులు, సిపిఐ నాయకులు చిల్లంచర్ల హరికిషన్ నెలమాషికం కార్యక్రమం సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మునగాల పిఏసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ మాట్లాడుతూ, వృద్ధాశ్రమంలో ఎలాంటి ఆదరణకు నోచుకోకుండా ఉన్నటువంటి వృద్ధులకు తమ సోదరుడు హరికిషన్ జ్ఞాపకార్థం వస్త్ర దానం చేయడం జరిగిందని తెలిపారు, అదేవిధంగా భవిష్యత్తులో హరికిషన్ పేరుతో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉపయోగపడే అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో హరికిషన్ సతీమణి చిల్లంచర్ల మనీ, కుమారుడు సాయిరఘు, కుటుంబ సభ్యులు చిల్లంచర్ల ఠాగూర్ బాబు, చిల్లంచర్ల ప్రభాకర్, చిల్లంచర్ల గిరి, మరియు హరి సోదరిమణులు మరియు అనాధాశ్రమం నిర్వాహకురాలు విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 6 అబద్ధాలు, 66 మోసాలపై బీజేపీ భారీ బహిరంగసభ

### ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయ అధ్యక్షులు ,కేంద్ర మంత్రి వర్యులు, జి. పి నడ్డా



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ప్రజలను మభ్య పెట్టేందుకు సంబురాల పేరుతో ప్రజా ధనం వృథా అన్నారు.రాబోయే రోజుల్లో హామీలు నెరవేర్చే వరకు ప్రజల తరపున మరింతగా కొట్లాడుతాం. అని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు అమలు కానీ 6 గ్యారెంటీలు ,66 మోసాల తో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న ఇం తవరకు చాలా హామీలు నెరవేర్చలేక కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెడుతూ సంబరాల పేరుతో ప్రజాధనం వృథా చేస్తున్నారని తెలంగాణా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఎల్.బి.నగర్ నియోజకవర్గం లోని సరూర్ నగర్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు భారీగా సంఖ్యలో నాయకులు ,కార్యకర్తలతో తరలి వెళ్ళిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి కుమార్ యాదవ్, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర మంత్రి వర్యులు, జాతీయ అధ్యక్షులు జే.పి నడ్డా , కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి వర్యులు బండి సంజయ్ మరియు బీజేపీ శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గద్దనెక్కడానికి అనేక అమలు కాని హామీలను ఇచ్చి ఈరోజు తెలంగాణ ప్రజల ఉసురు కాంగ్రెస్ పార్టీ పోసుకుంటుందని వాపోయారు, ఏ ఒక్క పథకం అయిన ప్రజలకు పూర్తి అందించార లేదు గృహ లక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చదువుకునే బాలికలకు స్కూటీలు, కొత్త పెన్షన్స్, కొత్త రేషన్ కార్డ్స్, నిరుద్యోగులకు 4 వేల భృతి, దివ్యాంగుల పెన్షన్స్, ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, ఇలా అనేక హామీలిచ్చి 100 రోజుల్లో నెరవేరు స్తామని చెప్పి సంవత్సరం పూర్తయిన హామీలు అమలు చేయలేని అసమర్థ ప్రభుత్వం అని దుయ్యబట్టారు, ప్రజల దృష్టి మళ్లించేందుకు కొత్త ఎత్తుగడ తో విజయోత్సవ సంబురాలు చేస్తూ ప్రజాధనం వృథా చేస్తున్నారని వాపోయారు, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందనీ రాబోయే ఎన్నికల్లో మొన్న కెసిఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి కూడా పడుతుందని జోష్యం చెప్పారు.

## ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

కీలకమైన రహదారిలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా ...పాదచా రులకు అసౌకర్యం కలిగించేలా ఫుట్ పాత్ లపై ఏర్పాటు చేసిన ఆక్రమణలను శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక అధికారులు శనివారం తొలగించారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు ... మసీద్ బండ నుంచి మై హెూమ్ మంగళ రోడ్డులో.. సుమారు రెండు కిలోమీటర్ల మేర ఫుట్ పాత్‌ల మీద ఉన్న చిరు వ్యాపారాలను అధికారులు తొలగించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే సహించ బోమని అధికారులు స్పష్టం చేశారు.. ప్రతి శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ..ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తామని శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ వెంకటరమణ ,టీపీఎస్ రవీందర్ , జి షాన్‌లు తెలిపారు.

## జేఎన్‌టీయూహెచ్ ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్‌గా డాక్టర్ బాలకిష్టా రెడ్డి బాధ్యతలు స్వీకరణ



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

హైదరాబాద్: జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్‌గా డాక్టర్ వి. బాలకిష్టా రెడ్డి తేదీన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్ కె. విజయ కుమార్ రెడ్డి (రెక్టర్), డాక్టర్ కె. వెంకటేశ్వరరావు (రిజిస్ట్రార్), వివిధ విభాగాల డైరెక్టర్లు, విశ్వవిద్యాలయ అనుబంధ కాలేజీల ప్రిన్సిపాల్స్‌తో సమావేశమయ్యారు.

సమావేశంలో డైరెక్టర్లు తమ విభాగాల్లో జరుగుతున్న ప్రస్తుత కార్యక్రమాలు, తదుపరి అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలపై ప్రాథమిక సమాచారం ఇచ్చారు. తమ విభాగాల్లో ఉన్న మెరుగుదలకు అవసరమైన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అన్ని విభాగాలు సమర్థవంతంగా పనిచేసేలా చూసేందుకు తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. “వచ్చే రోజుల్లో అన్ని కార్యక్రమాలను సమీక్షించేందుకు నా పూర్తి సహాయాన్ని అందిస్తాను. విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం ఏ మార్పు కావాలన్నా, ఏ ప్రగతికి అవసరమైన సహాయం కావాలన్నా అందిస్తాను. జేఎన్‌టీయూహెచ్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు మనం కృషి చేయాలి,” అని అన్నారు.

డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్ వైస్ చాన్సలర్ యొక్క చొరవను అభినందిస్తూ, విశ్వవిద్యాలయం లక్ష్యాల సాధనకు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ సమావేశం ఉత్సాహపూరిత వాతావరణంలో ముగిసింది.

## నవోదయ విద్యాలయానికి కేంద్ర కేబినెట్ ఆమోదం

### పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మకు ధన్యవాదాలు

షాద్ నగర్ నీలగిరి వార్త



పనిచేసే నాయకులను ఎన్నుకుంటే ఫలితం ఉంటుంది. కేశంపేట మండలం సభ్యత్వం నమోదు కో కన్వీనర్ కుమ్మరి మహేష్ మాట్లాడు తూ మూడు దశబ్దాల నుండి మహ బూబ్ నగర్ పార్లమెంట్లో నవోదయ పాఠశాల ఏర్పాటు కాలేదు కానీ మన పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ కృషితో ప్రమాణస్వీకారం చేసిన రెండు, మూడు నెలల్లోనే 90 కోట్ల బడ్జెట్తో నవోదయ పాఠశాల తీసుకరావడం ఎంతో శుభ పరిమా ణం అని అన్నారు.పని చేసే నాయకు లను ఎన్నుకుంటే ఫలితం ఉంటుం దని వకుమ్మరి మహేష్ అన్నారు.ప్రతి సంవత్సరం 600మంది విద్యార్థులు 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఉన్నతమైన విద్యను అందించి ఐఏఎస్, ఐపీస్ లను తయారు చేసిన ఘనత నవోదయ పాఠశాలలది అని అన్నారు.మహబూబ్ నగర్ పార్లమెంట్ లో నూతనంగా రెండవ నవోదయ పాఠశాలను తెచ్చిన ఎంపీ అరుణమ్మకి ప్రజల తరుపున బిజెపి కార్యకర్తల తరపున కుమ్మరి మహేష్ ధన్యవాదాలు తెలిపారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కారం చేయాలి

-ప్రభుత్వం ఆటో వాలాలకు భరోసా పథకం అమలు చేయాలి

-ఆటో డ్రైవర్లకు నెలకు 15వేలు జీవనభృతి ఇవ్వాలి

-ఆటో యూనియన్ అధ్యక్షులు జానీ బాబా



దేవరకొండ నీలగిరి వార్త

ఆటో డ్రైవర్ల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేయాలి అని ఆటో యూనియన్ అధ్యక్షులు జనిబాబా కోరారు.శనివారం దేవరకొండలో ఆటోల బందు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆటో డ్రైవర్లకు నెలకు 15వేలు జీవనభృతి ఇవ్వాలి అని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఆటో వాలాలకు భరోసా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభు త్వం మహిళలకు కోసం ఉచిత బస్సు ప్రయాణం కల్పిం చడంతో జీవనోపాధి కోల్పోయి..గిరాకీలు లేక ఇబ్బందులు పడుతున్న ఆటో డ్రైవర్లునీ ఆదుకోవాలని కోరారు. ఆటోలు ఇతర ప్రయాణ వాహనాలపై ఆధారపడి బతుకుతున్న వేల కుటుంబాలు ఇపుడు ఆవేదన చెందుతున్నాయి అని,తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలందరికీ ఆర్టీసిలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం మంచిదే అని జీవనో పాధి కోల్పోతున్న ఆటో వాలాలకు ఒక భరోసా పథకం అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు రాజు,జానీ, తుటుపల్లి నగేష్, గౌస్ బాబా,గోపి, రాముు,పాల్గొన్నారు.

## అట్టహాసంగా ట్యాంక్ బ్యాండ్ పై ప్రజా విజయోత్సవం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది ప్రజాస్వామ్య ప్రజా పాలన దిశగా అడుగులు వేస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం పై విశ్వాసం ఏర్పడింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆత్మగౌరవమైన ట్యాంక్ బ్యాండ్ పై ఏర్పాటు చేసిన అధికారిక వేడుకలో రాష్ట్ర మంత్రి వర్గం ఆసీనులైన కార్యక్రమానికి శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి హాజరయిన శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు.

# యువజన కాంగ్రెస్ ఎన్నికలలో దామన్న ప్యానెల్ ఘన విజయం

### యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గా ఎలిమినేటి అభినయ్, సూర్యాపేట అసెంబ్లీ అధ్యక్షులు గా కరీమ్ బేగ్, పట్టణ అధ్యక్షులు గా బొడ్డు సాయి కృష్ణ ఘన విజయం

### తమ విజయానికి సహకరించిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే లు ఉత్తమ్ పద్మావతి, మందుల సామేలు, డసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ కు ధన్యవాదములు తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులు




నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో మాజీ మంత్రి, నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి బలపరచిన ప్యానెల్ ఘన విజయం సాధించిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికలు ఆగస్టు, సెప్టెంబరు నెలలో ఆన్ లైన్ లో నిర్వహించగా, దామన్న ప్యానల్ కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఓట్లు వేసి గెలిపించారని వారు అన్నారు. 11,700 కు పైగా ఓట్లు నమోదు కాగా 6440 ఓట్ల ఆధిక్యతతో తమ ప్యానెల్ ఘన విజయం సాధించిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ను 1960 లో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ నెలకొల్పారని, మొదట సంజయ్ గాంధీ, తరువాత రాజీవ్ గాంధీ ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ కు నాయకత్వం వహించి, దేశ వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ ను విస్తరించారని వారు అన్నారు. సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గా పోటీ చేసిన ఎలిమినేటి అభినయ్,మరియు ప్యానల్ ఘన విజయం సాధించడానికి సహకరించిన రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే లు ఉత్తమ్ పద్మావతి, మందుల సామేలు, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ కు ధన్యవాదములు తెలిపారు. తమ ప్యానెల్ విజయానికి సహకరించిన మాజీ అధ్యక్షులు బైరు శైలేందర్, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, నెల్లుట్ల లింగస్వామి , సేవాదళ్ అధ్యక్షులు ఆలేటి మాణిక్యం, కౌన్సిలర్ లకు మండల, గ్రామ శాఖల అధ్యక్షులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ సి సెల్ నాయకులు చింతమల్ల రమేష్, కౌన్సిలర్ గండూరి రమేష్, నాగుల వాసు, కరీమ్ బేగ్, తదితరులు పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో జిల్లా అధ్యక్షులు గా ఎలిమినేటి అభినయ్, సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు గా కరీమ్ బేగ్, పట్టణ అధ్యక్షులుగా బొడ్డు సాయి కృష్ణ, మండల అధ్యక్షులుగా సూర్యాపేట దంతాల నరేష్, చివ్వెంల సమీర్, పెన్ పహాడ్ భూక్యా శివనాయక్, ఆత్మకూరు మల్లె పాక అనిల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నల్లెడ మాధవ రెడ్డి, జిల్లా కార్యదర్శులుగా చెరకు వంశి, కుమార స్వామి, కోడి కుమార్, బాణాల పవన్, ఉపాధ్యక్షులు గా నారాయణ శ్రావ్య రెడ్డి , పట్టణ ఉపాధ్యక్షులు గా మీసాల దేవేందర్, జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎండి అక్రం విజయం సాధించారు.

## కార్మికుల పక్షాన ఐఎన్టియుసి నిరంతర పోరాటం....

### ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్న గౌడ్

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్:




కార్మికుల, కర్షకుల పక్షాన ఐ ఎన్ టి యు సి నిరంతర పోరాటం చేస్తుందని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ అన్నారు. హైదరాబాద్ నగరంలోని రవీంద్ర భారతి లో జరిగిన ఐఎన్టియుసి జాతీయ స్థాయి సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మిక హక్కుల, పని దినాల మార్పులు, కార్మిక సంక్షేమ కార్యక్రమాలు భవిష్యత్తు ఆర్థిక వ్యవస్థలో కార్మిక సంఘాల పాత్ర వంటి ప్రధాన అంశాలపై ఆయన ప్రసంగిం చారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై ఐ ఎన్ టి యు సి అలుపెరుగని పోరాటం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల అమర్నాథ్ రెడ్డి,యారగాని గురవయ్య,జిల్లా కార్యదర్శి చింతకాయల రాము,బెల్లం కొండ గురవయ్య,మేళ్ల చెర్వు ముక్కంటి, పాశం రామరాజు, మద్దం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**బిసి బాలురవాసతి గృహాన్ని పరిశీలించిన. బీసీయువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ**



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్7

ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ బీసీ యువజన సంఘం అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, శనివారం మండల కేంద్రంలోని స్థానిక బీసి బాలుర వసతి గృహాన్ని వారు సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో వారుమాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల శాఖద్వారా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల భోజనానికి ఉచితంగా అందించే బియ్యం నాణ్యతగా లేకపోవడం వల్లనే రాష్ట్రవ్యాప్తంగా అనేక చోట్ల విద్యార్థులు విషతుల్య ఆహారంతో అనారోగ్యానికి గురవుతున్నారని గత ప్రభుత్వం నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తే నేటి ప్రభుత్వం మాత్రం పురుగులు పట్టిన రాళ్లు మెరిగెలు ఉన్నటువంటి నకిలీ రేషన్ బియ్యాన్ని అందించడం వల్లనే ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులు ప్రమాదాల బారిన పడి అనారోగ్యంతో హాస్పిటల్ లో పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం ప్రభుత్వ వసతి గృహ మరియు గురుకుల పాఠశాలవిద్యార్థులకు నాణ్యమైన సన్నబియ్యాన్ని అందించాలని వారు డిమాండ్ చేశారు,ఈకార్యక్రమంలో పలువురు బిసి యువజనసంఘం నాయకులు పొనుగోటి రంగా, మహేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ను దర్శించుకున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంకట జ్యోతిర్మయి ప్రతాప





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్ దంపతులకు వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి పూల మొక్క అందించి స్వాగతించారు ఆలయ సంప్రదాయం ప్రకారము హైకోర్టు జస్టిస్ కుటుంబంనకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు ఆలయ ఏఈఓ శ్రవణ్ కుమార్ జిల్లా జడ్జి దంపతులకు శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు వీరి వెంట సిద్దిపేట జిల్లా ప్రిన్సిపల్ జడ్జి సాయిరమదేవి తదితరులు ఉన్నారు.

# కామారెడ్డి అభివృద్ధికి నిధులు మంజూరు

**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుకు పాలాభిషేకం చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కి మున్సిపల్ కార్యాలయంలోని, ముందు పాలాభిషేకం చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ప్రత్యేక నిధులు కేటాయించి కామారెడ్డి నియోజకవర్గానికి అభివృద్ధికి తోడ్పడుతూ అందిస్తున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ శనివారం కామారెడ్డి లో మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలభిషేకం కార్యక్రమంలో ఆమె అన్నారు.ప్రత్యేక నిధులను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు.రూ.27 కోట్లను ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సీఎంతో మాట్లాడి మంజూరు చేయించారు అని తెలియజేశారు. కామారెడ్డి పట్టణ ప్రజలు, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో, వైస్ చైర్పర్సన్ ఊర్దొండ వనిత రవి, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి**

**సమగ్ర శిక్షా ఉద్యోగులకు 12నెలల జీతాలు అందించాలి- పనికి తగిన వేతనం అందించాలి**

**దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**





దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం దేవరకొండ పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద తెలంగాణ సమగ్ర ఉద్యోగుల నిర్వహించిన రిలే నిరాహార దీక్షకు మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తెలంగాణ సమగ్ర ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి అని కోరారు.సమగ్ర ఉద్యోగులకు 12నెలల జీతాలు అందించాలి కోరారు.పనికి తగిన వేతనం అందించాలి అని డిమాండ్ చేశారు.ఉద్యోగుల సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ సమావేశాలలో ప్రస్థావించనున్నట్లు తెలిపారు.మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ రమేష్ నాయక్, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ మద్దిమడుగు క్రాంతి, ఎమ్మెస్సీ శ్రీనివాస చారి సి సి ఓ రాధా ఐ ఐ ఈ ఆర్ పి పాండు, సి ఆర్ పి ఎం ఎస్ ఐ శ్రీను కేజీబీవీ విజయలక్ష్మి మల్లికా రమాదేవి జ్యోతి స్వాతి శ్రీనివాస్ రవి జనిబాబా, ఇలియస్ పటేల్,వాడత్య బాలు, తరి గోవర్ధన్,నజీర్, పొట్ట మదు, జామిర్ బాబా,తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు క్రాంతి మద్దిమడుగు దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు దారం శ్రీను డివిజన్ ప్రధాన కార్యదర్శి, విజయ గారు, శ్రీరాములు రవి, శ్రీనివాస చారి, జమీర్, పాండు నాయక్, రాధ, యాదమ్మ, లెండాలె శ్రీనివాస్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి భాధితులకు పౌష్టికాహార కిట్‌ల పంపిణీ

నీలగిరి వార్త, సూర్యాపేట:-



సూర్యాపేట జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఐ డి ఓ సి లో జరిగిన క్షయ వ్యాధి నిర్ధారణ 100 రోజుల కార్యక్రమంలో ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా నిక్షయ్ శివర్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా ఉత్తమ్ పద్మావతి ఎమ్మెల్యే పాల్గొని క్షయ వ్యాధి వచ్చి ఆరు నెలల కోర్సు మందులను వాడి తగ్గించుకున్న వారిని అభినందిస్తూ ప్రస్తుతం ట్రీట్ మెంట్ పొందుతున్న వారికి పౌష్టికాహారం కిట్టుల ను అందజేశారు. ఈ యొక్క ప్రత్యేకమైన కిట్టుల లో రెండు కేజీలు బియ్యము, రెండు కేజీల కందిపప్పు, కేజీ ఆయిల్ ప్యాకెట్, కేజీ పల్లీలు, 30 కోడి గుడ్లు ఒక నెలకు సరిపడు కొంత సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి 26 మంది స్వచ్ఛందంగా నిక్షయ మిత్రుల సహాయ సహకారాలతో టీబీ పేషంట్లకి పౌష్టికాహారం న్యూట్రిషన్ కిట్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు తన వంతు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని అవసరమైన పరికరాలని అందిస్తానని వెల్లడించారు. 100 రోజుల ఈ కార్యక్రమంలో టీబి నిర్ధారణ స్క్రీనింగ్ ముమ్మరంగా నిర్వహించాలని కలెక్టర్ నందాలాల్ పవర్ తెలియచేశారు. డయాబెటిస్, షుగర్ ఆస్తమా క్యాన్సర్ మొదలైన వ్యాధులు ఉన్న వారిని 60 సంవత్సరాలుపైబడిన వారిని ఎవరిని వదలకుండా టెస్టులు చేయాలని ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న వారికి ఈ టెస్టులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో జనవరి 2024 నుండి 1644 కేసులు రాగా అందులో 804 ఆన్ ట్రీట్మెంట్లో ఉన్నాయని, వారందరికీ కిట్టులను ఇవ్వడానికి నిక్షయ్ మిత్రల ను మోటివేషన్ చేసి జనాభాలో టీబీ మీద అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వంగవీటి రామారావు గ్రంథాలయ చైర్మన్, డాక్టర్ కోటాచలం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ చంద్రశేఖర్ డిప్యూటీ డిఎంహెచ్ వొ, వైద్య ఆరోగ్యశాఖ ప్రాజెక్ట్ ఆఫీసర్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన జిల్లాస్థాయి ఇన్స్పైర్ మరియు విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాల వేములవాడలో 6 వతేదీ మరియు 07 వ తేదీ రెండు రోజుల లో నిర్వహించిన జిల్లాస్థాయి ఇన్స్పైర్ మరియు విద్యా వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతంగా ముగిసినవి ఈ ముగింపు వేడుకలలో ఈ వైజ్ఞానిక ప్రదర్శన లో 68 ఇన్స్పైర్ ప్రాజెక్టులు మరియు 400కు పైగా నమూనా ప్రదర్శనలు ప్రదర్శించడం జరిగింది జిల్లావ్యాప్తంగా 13 మండలాల నుండి దాదాపు 800 లకు పైగా విద్యార్థిని విద్యార్థులు మరియు 250 మందికి పైగా టీచర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అత్యంత తెలివైన అద్భుతమైన ప్రాజెక్టులను తీసుకురావడం అభినందనీయం అన్నారు గతంలో కూడా ఇలాంటి ప్రదర్శనల నుండే రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు మంచి గుర్తింపు తీసుకువచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ప్రస్తుతం పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు తమ ప్రదర్శనలను కూడా రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి బి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 400కు పైగా నమూనా ప్రాజెక్టులు తీసుకురావడం ఇన్స్పైర్లో 68 ప్రాజెక్టులు తీసుకురావడంలో విద్యార్థుల కృషితో పాటు ఉపాధ్యాయుల ప్రోత్సాహం అభినందనీయమని ఉపాధ్యాయులను కొనియాడారు ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపాలిటీ లు మరియు ప్రభుత్వ అన్ని మండలాల విద్యాధికారులు అన్ని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

**చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం**

**ప్రారంభించిన ప్రభుత్వ విప్**

**హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండల కేంద్రంలో ఆరోగ్య కేంద్రన్ని ప్రారంభించిన విప్ ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం చందుర్తి మండల కేంద్రంలో రూ. 1 కోటి 56 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వైద్య సిబ్బంది మాజీ జడ్పీటీసీ ఎంపీటీసీ సభ్యులు మాజీ సర్పంచులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# ఆన్లైన్ లోన్ పేరుతో మోసం కేసు నమోదు

ఎల్లారెడ్డి , నీలగిరి వార్త

ఎల్లారెడ్డి మండల కేంద్రానికి చెందిన ఉప్పరి పండరికి ఈ నెల 5వ తారీకు నాడు ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి నీకు ధని ఫైనాన్స్ నుండి లోన్ మంజూరు అయ్యింది అని లోన్ కావాలంటే సంబధిత డాక్యుమెంట్స్ తో పాటు కొంత ఫీసు కట్టాల్సి ఉంటుంది అని తెల్పగా పండరి అది నమ్మి అట్టి గుర్తు తెలియని వ్యక్తికి మొత్తం 42,025 రూపాయలు పంపినాడు అని అయిన కూడా మరిన్ని డబ్బులు పంపమని వేదించటంతో పండరి మోసపోయాను అని గ్రహించి ఎల్లారెడ్డి పోలీసులకు ధరకాస్తు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపినారు.

# అప్పుల బాధతో ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



ఎల్లారెడ్డి , నీలగిరి వార్త

ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల గ్రామానికి చెందిన యామ గంగారాం వయస్సు 46 సంవత్సరాలు కొన్ని రోజుల క్రితం తన కూతురికి పెళ్లి చేసి, కొంత స్థలం కొనుగోలు చేశాడు. నెల రోజుల క్రితం తన కూతురు ఇంటికి రాగ ఈ నెల 6వ తేదీన ఆమెను తన అత్త గారి ఇంటి వద్ద విడిచిపెట్టి వద్దామని గంగారాం భార్య వెళ్లగా ఇంట్లో ఎవరూ లేనిది చూసి అప్పుల బాధతో, అప్పులు తీర్చలేను అని జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయినాడు అని గంగారాం భార్య నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపినారు.
మృతునికి ఇద్దరు పిల్లలు, ఒక కూతురు ఒక కుమారుడు.

# బిఆర్ఎస్ నాయకులు ఈవో కార్యాలయం ఎదుట ధర్నా





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వరంగల్ జిల్లా గీసుకొండలోని శ్రీ రాజేశ్వర సొసైటీ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆలయ ఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి నిరసన తెలిపి అనంతరం ఈవో వినోద్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవిరాజు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్ గోలి మహేష్ మారం కుమార్ నీలం శేఖర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కమలాకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ ముద్రకోల వెంకన్న మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి వెంగళ శ్రీకాంత్ గౌడ్ రాంబాబు దేవరాజు రాధాకిషన్ రావు మాజీ ఉప సర్పంచ్ పసుల అంజి వాసాల శ్రీనివాస్ పెరుమాండ్ల రవి పోతు అనిల్ సత్యనారాయణ మైలారాం రాము పైడి శ్రీనివాస్ చేపూరి రవీందర్ వెంకట సాయి శీలం విజయ్ యాదవ్ సయ్యద్ ఉమర్ మహ్మద్ అసద్ ప్రేమ్ చారీ భాస్కర్ వంశీ సందీప్ గుడిసె అరుణ్ వంగ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ స్కాలర్స్ హై స్కూల్‌కి తెలంగాణలోని టాప్ 20 స్టేట్ బోర్డ్ స్కూల్స్‌లో ఒకటిగా గుర్తింపు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి లోని లిటిల్ స్కాలర్స్ హై స్కూల్ తెలంగాణలోని టాప్ 20 స్టేట్ బోర్డ్ స్కూల్స్ లో ఒకటిగా గుర్తింపు లభించింది. హైదరాబాద్ లో జరిగిన ఈటీ టెక్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సమ్మిట్ 2024లో 2024-25 స్కూల్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకుంది. ఈ అవార్డు ప్రేరణాత్మక నాయకత్వం, ఆవిష్కరణాత్మక విధానాలు, మరియు అకడమిక్ ఎక్సలెన్స్‌లో సాధించిన విజయాలకు గుర్తింపుగా అందించబడింది. ఈ అవార్డును పాఠశాల కరస్పాండెంట్ రాజేష్ పున్న మరియు డీన్ ప్రేమ్ సింగ్ స్వీకరించారు.

## ప్రజల సౌకర్యార్థం ఎస్పీ ఆఫీస్ సెంట్రల్ కాంప్లైంట్స్ సెల్: 8712686142 కు సంప్రదించగలరు: జిల్లా ఎస్పీ వెల్లడి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా పోలీస్ పరిధిలోని కామారెడ్డి , ఎల్లారెడ్డి , బాన్సువాడ డివిజన్ పరిదిలోని అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలోని ప్రజలకు ఎలాంటి ఫిర్యాదు ఉన్నచో సంబందిత పోలీస్ అధికారులను సంప్రదించగలరు. అట్టి ఫిర్యాదు పై చర్యలు తీసుకోని యెడల సంబందిత సి.ఐ కి అట్టి ఫిర్యాదు గురించి తెలియజేయగలరు. అక్కడ కూడా చర్యలు తీసుకోనియెడల సంబంధిత డి.ఎస్.పి కి అట్టి ఫిర్యాదు గురించి తెలియచేయగలరు. అక్కడ కూడా తగు చర్యలు తీసుకోనట్లయితే చివరికి జిల్లా పోలీస్ కార్యాలయంలోని సెంట్రల్ కాంప్లైంట్స్ సెల్ నెంబర్ : 8712686142 కు ఫోన్ కాల్ ద్వారా గాని వాట్సాప్ ద్వారా గాని సంప్రదించగలరు. ఇందుకోసం అన్ని పోలీస్ స్టేషన్స్ ముందు భాగంలో ఒక బోర్డు మీద సంబంధిత పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్ పొందపరుచుతూ బోర్డు రూపంలో ఏర్పాటు చేయడం జరిగింది. కావున ఫిర్యాదు దారులకు సంబంధించిన ఏలాంటి ఫిర్యాదును అయిన సంబంధిత పోలీస్ స్టేషన్స్ యందు సంప్రదించగలరు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదతో మాట్లాడి వారి ఫిర్యాదును త్వరితగతిన చర్యలు తీసుకునే విధంగా సంబంధిత అధికారులకు కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ, ఐ.పి.యస్. ఆదేశాలు జారీచేయడం జరిగింది.

## కలెక్టరేట్ లో ప్రధమ చికిత్స కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 7:

స్థానిక జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం ఖమ్మం భవనం ప్రాంగణంలో ప్రథమ చికిత్స కేంద్రం ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన. మాట్లాడుతూ కార్యాలయ భవనంలో వున్న అన్ని శాఖల ఉద్యోగస్తులు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే ఈ ప్రథమ చికిత్స కేంద్రం లో సేవలు వినియోగించుకోవాలన్నారు సూచ. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికార డాక్టర్ డి.కళావతి భాయి. డి ఆర్ ఓ రాజేశ్వరి, ఏవో అరుణ, అన్ని శాఖల ప్రోగ్రాం అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తుల కోరిన కోరికలు తీరుస్తే కోడెమొక్కులు వేములవాడ రాజన్నకు సమర్పించిన కోడెలు రైతుకా కోతకా ?

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**ఈవో కార్యాలయం ముందు బిజెపి బిఆర్ఎస్ నాయకుల ధర్నా**

దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో అనాదిగా వస్తున్న ఆచార సాంప్రదాయలలో భాగంగా కోడే మొక్కు రాజన్నకు ప్రీతి పాత్రమైనది,రాజన్న భక్తులు మొక్కిన మొక్కు ద్వారా కోడేలు పెద్ద ఎత్తున వస్తున్న క్రమంలో రైతులకు ప్రతి ఒక్క రైతుకు రెండు కోడెలు ఇవ్వాలని ఆదేశించినా ప్రభుత్వమే అక్రమంగా ఒక్క రైతుకే గౌరవ మంత్రివర్యులు కొండ సురేఖ ప్రొద్భబలంతో 60 కోడేలు ఒకే వ్యక్తికి ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది కోడెలు రైతుకా...?, కోతకా...?,ఇట్టి సమాచారం నమస్తే తెలంగాణ పత్రికలో వచ్చిన దానిపైన ఈరోజు దేవ స్థానం ఈవో వినోద్ రెడ్డి ని కలిసి దీనిపై తక్షణమే ప్రభుత్వం విచారణ చేయించాలని హిందు భక్తుల మనోభావాలు కాపాడాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది టిఆర్ఎస్ నాయకులు బిజెపి నాయకులు పాల్గొన్నారు .

**ప్రభుత్వం పై బురదజల్లే రీతిలో కుట్రపూరితంగా ప్రచారమనీ అందులో నిజం కాదు.. మంత్రి కొండ సురేఖ**

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని కోడెలను అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ తేల్చి చెప్పారు. ప్రభుత్వం పై బురదజల్లే రీతిలో కుట్రపూరితంగా ప్రచారమవుతున్న తప్పుడు వార్తలను మంత్రి సురేఖ ఖండించారు.

గత ప్రభుత్వ హయాంలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు సమర్పించిన కోడెల సంఖ్య పెరుగుతుండటంతో కోడెల నిర్వహణ భారంగా మారి చాలా కోడెలు మరణించిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో భక్తుల విన్నపాల మేరకు మొక్కుల రూపంలో భక్తులు సమర్పించిన కోడెల నిర్వహణ నిమిత్తం విధివిధానాలను రూపొందించేందుకు ఆరు నెలల క్రితం మేలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, వేములవాడ ఆలయ ఈవో కన్వీనర్ గా, పలువురు ఇతర సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటి మార్గదర్శకాలను రూపొందించినట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ మేరకు జీవో విడుదల చేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ మార్గదర్శకాల ప్రకారం పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు ఫోన్ నంబర్, సంబంధిత మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ధ్రువీకరణ పత్రం వుంటేనే పంపిణీ చేస్తున్నట్లు మంత్రి సురేఖ గుర్తు చేశారు. ధ్రువీకరణ పత్రాలు నిబంధనలకు అనుగుణంగా వుంటేనే ఒక రైతుకు రెండు





కోడెల చొప్పున మాత్రమే ఇస్తున్న విషయాన్ని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కోడెల సంరక్షణ కోసం గోశాలలో సిసి ఫ్లోరింగ్ సరిపడా షెడ్లు తాగునీటి వసతి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మంత్రి సురేఖ వివరించారు. మూగజీవాల పై తమ ప్రభుత్వానికున్న శ్రద్ధ అటువంటిది మంత్రి అన్నారు. ఎంతో నిబద్ధతతో గోశాలల నిర్వహణ గోవుల సంరక్షణను చేపడుతున్న పరిస్థితుల్లో కోడెలను అక్రమంగా విక్రయించారని వచ్చిన వార్తలు వట్టి పుకార్లను మంత్రి సురేఖ కొట్టి పారేశారు.

సాధారణంగా తన వద్దకు వచ్చే దరఖాస్తులను పరిశీలించమని సంబంధింత అధికారులకు సూచిస్తుంటామని కోడెల పంపిణీకి సంబంధించి వచ్చిన దరఖాస్తులను అదే విధంగా పంపించామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు దేవస్థానం అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే రైతులకు కోడెలను పంపిణీ చేసారని మంత్రి పునరుద్ఘాటించారు. ఇందులో ఎలాంటి అవకతవకలు అక్రమాలు జరగలేదని మంత్రి సురేఖ తేల్చి చెప్పారు. వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానంలోని ప్రతి కోడెకు శాశ్వతమైన ట్యాగ్ వుంటుందని అటువంటి ట్యాగ్‌లున్న కోడెలు ఎక్కడా పట్టుబడలేదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి నిజానిజాలను వెల్లడిస్తూ నిన్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఈవో స్పష్టతనిచ్చిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు ప్రభుత్వం హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నదని అవాస్తవ ప్రచారం చేస్తూ సమాజంలో అశాంతిని సృష్టించే అసాంఘిక శక్తులను వెలికితీసి, చట్టపరంగా చర్యలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.





**రాజన్నకోడెలను అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని ఈఓ కె వినోద్ రెడ్డి వెల్లడి**

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని కోడెలను అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని రాజన్న ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి ఖండించారు.

## కౌన్సిలింగ్ సరే, పరివేక్షణ?

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని సిఇఆర్ క్లబ్ వేదికగా హజరైన సింగరేణి కార్మికులకు వారి కుటుంబ సభ్యులకి జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన గత రెండు రోజులుగా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. సింగరేణి సంస్థ అధినేత బలరామ్ ప్రత్యేక చొరవతో అనేకమంది భూములు కోల్పోయిన గిరిజనులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారి ఆదేశాలకు అనుగుణంగా కోల్ బెల్ట్ వ్యాప్తంగా నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తున్న అధికారులకు మాత్రం ఆటంకాలు తప్పడం లేదు. కార్మికుల పిల్లలు చదివిన చదువుకు తగిన సముచిత స్థానం ఇవ్వడం లేదని కార్మిక కుటుంబాలు ఆందోళనలో పడ్డారు. రాజకీయ నాయకులు, యూనియన్ ప్రతినిధుల పుణ్యమాని కొందరు విధులు సక్రమంగా నిర్వహించక పోవడం ఒకట్టైతే, సంస్థ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారు పెరిగిపోతుండటం బహిరంగంగా కనిపిస్తుంది. పనుల విషయంలో ప్రశ్నించే అధికారుల పై కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడటం, అవసరం లేని పి.ఎం.ఈ విధుల వద్ద కనీసం రాయడంరాని వ్యక్తులను ఏర్పాటు చేసి లక్షలాది రూపాయలను ఇవ్వడం వల్లను సంస్థ నష్టాల బాటలో నడుస్తుంది. కొందరి వల్ల గనులలో నలుగురు చేయాల్సిన పని ఇద్దరు లేదా ముగ్గురు కార్మికులతో చేయడం వల్ల పనిభారం ఒత్తిడికి గురై విధికి గైర్హాజరు అవుతున్న వారు లేకపోలేదు. యూనియన్ నేతలుగా పేరున్న వ్యక్తులు సక్రమంగా విధులు



నిర్వహిస్తున్న క్రమంలో కొంతమంది ఐతే పత్రిక వృత్తిని అడ్డుపెట్టుకొని కొందరు శ్రీరాంపూర్, మందమర్రి, గోలేటి వంటి ఏరియాలలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. మందమర్రి ఏరియాలో గని ప్రమాదంలో గాయపడి కన్ను చూపు కోల్పోయిన కార్మికుడు పట్ల కనికరం లేకుండా, నడవాలని స్థితిలో ఉన్న వృద్ధ యూనియన్ నేతలు కూడా వారితో పాటు కొందరు ప్రముఖులు పైరవిలు చెయ్యడం ఆనవాయితీగా



మారింది. ప్రముఖ యూనియన్ నేత ఆదేశాలతో ఏకంగా మందమర్రిలో రెండు సి.టైప్ సింగరేణి క్వాటర్స్ అక్రమానికి గురికావడం చూస్తే అర్థం అవుతుంది సింగరేణిలో చేస్తున ఓ న్యాయం బలహీనులకో ఓ న్యాయంగా మారిందని అంటున్నారు యువ కార్మిక లోకం. అయ్యా అధికారులు కాస్త పరివేక్షణ చేయండి.

## విద్యపై దృష్టి పెట్టండి! ఇష్టపడి చదవండి!



**ఉన్నత శిఖరాలు అధిరోహించండి!!**

**డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**ఏఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ గోవిందరావు**

ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 7:

విద్యార్థులు విద్యనభ్యసించడంలో విద్య పట్ల ఇష్టపడి మనసు ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని అల్లూరి సీతారామరాజు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్ గోవిందరావు అన్నారు. స్థానిక ఏ ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరావు అధ్యక్షతన ఆదివారం తల్లిదండ్రులు అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాల తరగతులకు హాజరయ్యేలా తల్లితండ్రులు శ్రద్ధ వహించాలని అన్నారు. విద్యార్థులు ఇష్టపడి, కష్టపడి చదివినట్లయితే తప్పకుండా విజయం సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. తద్వారా కళాశాలకు తల్లితండ్రులకు మంచి పేరు తీసుకు వస్తారని తెలిపారు. ఇంటి వద్ద విద్యార్థుల ప్రవర్తన గమనిస్తూ, వారు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండేలా చూసుకోవాలి అని అన్నారు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో కళాశాలలో నిర్వహిస్తున్న స్టడీ అవర్స్ గురించి , ప్రత్యేక తరగతులు గురించి , పరీక్షల్లో వారు సాధించిన మార్కుల గురించి తెలిపారు. సమాజంలో యువత డ్రగ్స్ కు బానిసలు అవుతున్న నేపథ్యంలో విద్యార్థులను కనిపెట్టుకుని వారి ప్రవర్తన పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కళాశాలలో చదువుతో పాటుగా సాంస్కృతిక , క్రీడా పోటీల నందు కూడా ప్రోత్సహి స్తున్న ట్లు తెలిపారు. జిల్లా , జాతీయ స్థాయిలో కళాశాల విద్యార్థుల సాధించిన విజయాలను ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గుర్తు చేశారు. గత సంవత్సరం టాపర్స్ వివరాలు , ఈ విద్యా సంవత్సరం జరగబోయే పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయుటకు రూపొందించిన 90 రోజుల యాక్షన్ ప్లాన్ వివరాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థుల తల్లితండ్రులు మాట్లాడుతూ ఈ కళా శాల నందు మా బిడ్డలను చదివిస్తున్నందుకు గర్వపడు తున్నామని అన్నారు కళాశాల నిర్వహణ పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమలో ఆర్థికాభివృద్ధి- జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి



ముదిగొండ నీలగిరి వార్త డిసెంబర్ 7:

ముదిగొండ మండల పరిధిలోని పెద్దమండవ గ్రామంలో పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ జిల్లా జిల్లా పశుగణనాభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో ఆరోగ్య మరియు గర్భకోశ వ్యాధుల శిబిరం దూడల ప్రదర్శన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధికారి డాక్టర్ వెంకటనారాయణ పాల్గొన్నారు. శిబిరంలో 54 పశువులకు గర్భకోశ వ్యాధుల పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు అలాగే 64 మేలు జాతి గేదె దూడలు ప్రదర్శనలో పాల్గొనగా మొదటి మూడు గేదె దూడలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం రైతులు పశు వైద్య శిబిరాలను ఉపయోగించుకొని పాడి సంపదను పెంచుకోవాలని జిల్లా అధికారి గ్రామ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి అధికారి డి ఎల్ డి ఏ (ఈవో) డాక్టర్ కే.కిషోర్ కుమార్ మరియు డాక్టర్ పి.అశోక్ సూపర్వైజర్ శంకరయ్య గోపాలమిత్రలు మరియు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో ప్రారంభమైన సీఎం కప్ క్రీడా పోటీలు

**గ్రామస్థాయి యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి వారిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్నదే ఈ పోటీల లక్ష్యం - ఎమ్ఈఓ రమణయ్య**



**ముదిగొండ నీలగిరి వార్త డిసెంబర్ 7**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రిడా పోటీలకు ముదిగొండ మండలంలోని పలు గ్రామాలు ముస్తాబయ్యాయి. ఈ పోటీలలో భాగమ ఎమ్ఈఓ రమణయ్య మాట్లాడుతూ గ్రామస్థాయి యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి వారిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని పోటీలు నిర్వహిస్తున్నార న్నారు. ఇందులో భాగంగా ముదిగొండ మండలంలోని మాదాపురం, ముదిగొండ, బాణాపురం, పెద్ద మండవ, వల్లభి, పమ్మి, గోకినపల్లి, వనంవారి కిష్టాపురం గ్రామాలలోని పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులు,పంచాయితీ కార్యదర్శులు ఈ పోటీలను నిర్వహించినట్లు ఎమ్ఈఓ రమణయ్య, ఎంపీడీఓ శ్రీధర్ స్వామి తెలిపారు. అలాగే గ్రామస్థాయిలో ప్రతిభచాటిన క్రీడాకారులను ఈ నెల 10, 11, 12 తేదీల్లో మండలస్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో నిర్వహించనున్న పోటీలకు మండల స్థాయిలో ప్రతిభచాటే క్రీడాకారులను జిల్లాస్థాయికి ఎంపిక చేస్తారు. జిల్లాస్థాయిలో 20 క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించి అక్కడ ప్రతిభ చాటే క్రీడాకారులను రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయితీ సెక్రటరీలు,గ్రామ ప్రజలు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకున్న ఇచ్చిన నేరం

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేది నుండి 9వ తారీకు వరకు నిర్వహిస్తున్న అవినీతి వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని అవినీతి వ్యతిరేకంగా విద్యార్థులకు అవగహన కల్పించడం కోసం ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు కాలేజీ విద్యార్థులకు ఏర్పాటు చేసిన వ్యాస రచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు పోలీస్ కమిషనర్ చేతుల శనివారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో బహుమతి ప్రధానం చేశారు. అలాగే ఈ వారోత్సవాల సందర్భంగా ఏడాది అవినీతికి పాల్పడిన ప్రభుత్వ అధికారిపై ఫిర్యాదు చేయడంతో కోర్టు సాక్ష్యాన్ని ఇవ్వడంతో అవినీతి అధికారికి ఒక సంవత్సరం జైలు శిక్ష పడటంలో నిలిచిన మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ ప్రాంతానికి చెందిన బాలేం వీరబద్రం ని వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏసిబి డి. ఎస్పీ సాంబయ్య, ఇన్స్ స్పెక్టర్లు సాట్ల రాజు, సమ్మయ్య.

# టెక్స్టైల్ పార్క్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు.**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సాధించారని, వారు ఆశించిన మేరకు త్వరితంగా అభివృద్ధి జరగాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ జిల్లా గీసుకొండ మండలం శాయంపేటలో మెగా టెక్స్టైల్ పార్క్ ను ఆయన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రావుల రాజేశ్వరరావు, టిజిఐఐసి చైర్పర్సన్స్ నిర్మల జగ్గారెడ్డి, కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,కుడా వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్ తో కలిసి సందర్శించారు. మెగా టెక్స్టైల్ పార్క్ లో ఫోటో ఎగ్జిబిషన్ను మంత్రి తిలకించారు. కైటెక్స్, యంగ్ ఇండియా, గణేష కంపెనీల ద్వారా చేపడుతన్న కార్యకలాపాలను ఛాయాచిత్ర ప్రదర్శనలో పరిశీలించి ఆయా కంపెనీలకు సంబంధించిన ఉత్పాదక వివరాలను అడిగి తెలుసుకున్నారు .

ఈ సందర్భంగా 297 ఎకరాల విస్తీర్ణంలో స్థాపించి యంగ్ వన్ కంపెనీ ద్వారా తయారవుతున్న వస్త్రాలను మంత్రి పరిశీలించి వాటి వివరణ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెగా టెక్స్టైల్ పార్క్ లోని కైటెక్స్, యంగ్ ఇండియా, గణేష కంపెనీల పురోగతి,కల్పించిన, ఇంకను కావలసిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ గురించి మంత్రి సమీక్షించారు 198 ఎకరాల్లో ఏర్పాటు చేసిన కైటెక్స్ కంపెనీ కు వెంటనే రోడ్డు మార్గం వేసి వచ్చే జనవరి వరకు ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలోకుడా వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, డీఎఫ్ఓ అనుజ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, టిజిఐఐసి మేనేజింగ్ డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, చీఫ్ జనరల్ మేనేజర్ రవి, జోనల్ మేనేజర్ అజ్మీర స్వామి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఎంపిడిసిఎల్ ఎస్ ఈ మధుసూదన్, డిఆర్డీఓ కౌసల్య దేవి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయి డాటా సేకరణలో పొరపాట్లు జరగొద్దు

**అధికారులు పూర్తి అవగాహన ఉండాలి**
**ఈ నెల 20 లోగా దరఖాస్తుల డాటా సేకరణ పూర్తి చేయాలి**
**ఇండ్ల యాప్ శిక్షణలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిశంబర్ 7:**

ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా క్షేత్ర స్థాయి డాటా సేకరణలో పొరపాట్లకు తావులేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహసీల్దార్లు, ఎంపిడివో లు, ఎంపీవోలు, మునిసిపల్ కమిషనర్ లకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ఒక బృహత్తర కార్యక్రమమని, తరతరాలుగా కుటుంబంలో మార్పు తెచ్చే కార్యక్రమమని అన్నారు. రొటీన్ కార్యక్రమంలా భావన వద్దని, ఒక పేదవారికి శాశ్వత ఇంటి హక్కు ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కుటుంబం బిపిఎల్ కేటగిరి కి చెందినదై ఉండాలని, లబ్దిదారు స్వంత స్థలం కానీ, ప్రభుత్వం అందించిన స్థలం కానీ కల్గి ఉండాలన్నారు. లబ్దిదారు సదరు గ్రామం, యుఎల్బి లో నివాసం కల్గి ఉండాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల్లో సూచించిన మార్గదర్శకాల మేరకు ప్రాధాన్యత క్రమం చూపాలన్నారు. పేర్లు, ఇంటి నెంబర్లు, డాక్యుమెంట్ల నమోదులో స్పెల్లింగ్ తప్పులు దొర్లకుండా ఖచ్చితమైన డాటా పొందుపర్చాలన్నారు. ఏ ఏ ఆధారాలు తనిఖీ చేయాలో, ఏవి పొందుపర్చాలో పూర్తి అవగాహన ఉండాలన్నారు. దరఖాస్తుదారులకు ముందస్తుగా సమాచారం ఇచ్చి, ఏ ఏ వివరాలు, ఆధారాలు సిద్ధంగా ఉంచుకోవాలో అవగాహన కల్పించాలని అన్నారు. శిక్షణ లో ఇడిఎం దుర్గాప్రసాద్, యాప్ ఇష్టల్లెషన్, యాప్ ఉపయోగ విధానం, లైవ్ ఉదాహరణ లతో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా



అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్వో రాజేశ్వరి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, ఆర్డీవోలు నర్సింహారావు, ఎల్. రాజేందర్, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, తహశీల్దార్లు, ఎంపిడివో లు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపీవోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు

**రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**సారధినగర్ - మామిళ్ళగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభించిన మంత్రి**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 7:**

నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, నగర మేయర్ పునుకొల్లు నీరజ లతో కలిసి రూ. 190 లక్షల మునిసిపల్ నిధులతో ఆధునికీకరించిన సారధినగర్- మామిళ్ళ గూడెం రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద ప్రజలకు ఉపయోగపడాలని, తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే, రైల్వే అధికారు లను కలిసి రైల్వే అండర్ బ్రిడ్జి మంజూరు చేసుకున్నట్లు తెలిపారు. తర్వాతి ప్రభుత్వం లో ఉండగా, నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. తిరిగి గత సంవత్సరం పనులు చేపట్టి, సంవత్సర కాలంలోనే పట్టుబట్టి, సమస్యలు పరిష్కరించి, పనులు పూర్తి చేసుకొని ఉపయోగంలోకి తెచ్చు కున్నామన్నారు. నగర ప్రజలే కాక, జిల్లా ప్రజలకు వెలుగుమట్ల పార్క్ ఒక మంచి సందర్శన స్థలంగా తీర్చిదిద్దడానికి చర్యలు చేపట్టామని అన్నారు. నగరానికి దగ్గర్లో 500 ఎకరాల స్థలం దొరకడం జిల్లా ప్రజల అదృష్టమని తెలిపారు. ఖమ్మం ఖిల్లా ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి రోప్ వే మంజూరు చేసుకు న్నట్లు, ప్రతిరోజు ఖిల్లా నుండి పట్టణ ప్రాంతాన్ని సందర్శించే విధంగా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలంటే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి అన్నారు. కుటుంబ సభ్యులు ఏ జబ్బులకు గురికాకుండా ఉండాలంటే పరిశుభ్రంగా ఉంచాలని, దీనిపై మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఇంకా శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఖమ్మం పట్టణం ఇతర పట్టణాలకు ఆదర్శంగా నిలవాలని మంత్రి తెలిపారు. పట్టణీకరణ బాగా జరుగుతుందని, గ్రామీణ ప్రజలు బ్రతుకుదేరువు కోసం, వైద్యం, సౌకర్యాల కోసం పట్టణాలకు వస్తున్నారని, ప్రతి సంవత్సరం పట్టణ జనాభా పెరుగుతుందని మంత్రి తెలిపారు. మునిసిపల్ కార్పొరేషన్ బాధ్యతగా, భవిష్యత్ తరాలకు వీలుగా మాస్టర్ ప్లాన్ చేపట్టాలని, క్రమపద్ధతిలో పట్టణాల అభివృద్ధి చేపట్టాలని, లేకపోతే ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. మురికికూపంగా ఉన్న ఖమ్మం ఇప్పుడిప్పుడే తేరుకుంటుందని, అభివృద్ధికి నిధులు, ప్రజల సహకారం కావాలని మంత్రి అన్నారు. నష్ట పోయే ప్రజల కు అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని మంత్రి తెలిపారు. ఇటీవలి వరదల్లో సర్వం కోల్పోయి, నరకయాతన అనుభవించి, కట్టుబట్టలతో ప్రజలు వచ్చినప్పుడు చాలా బాధ కలిగినట్లు మంత్రి అన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సెంట్రలైజ్ కిచెన్ పెట్టి, నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు చేపట్టామని, 12 పాఠశాలల్లో వుయ్ కెన్ లర్న్ కార్యక్రమం చేపట్టి మన పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పడానికి చర్యలు తీసుకున్నామని అన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి



ప్రణాళిక చేశామన్నారు. ఒక పెద్ద ప్రణాళిక పెట్టుకున్నప్పుడు, చిన్న చిన్న అంశాలపై దృష్టి పెట్టే అవసరం ఉంటుందని, అటువంటి దూరదృష్టి, ఆలోచనతో మంత్రివర్యులు మార్గదర్శనం చేస్తున్నారని అన్నారు. అండర్ బ్రిడ్జి ప్రారంభం అయినా, ఎంతో అవస్థలు పడుతున్న ప్రజల అవసరాలు తీర్చడానికి పెట్టుకున్న కార్యక్రమం అని అన్నారు. నిజంగా అవసరం ఎక్కడ ఉందో గమనించి పెట్టుకున్న అద్భుతమైన ప్రక్రియ అని, ఇంకా అవసరాలు త్వరలోనే పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు కన్నం వైష్ణవి, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీల కూలీరేట్లను పెంచాలి

**రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతులకు ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచులను నిషేధించాలి.**

**నర్సంపేట నీలగిరి వార్త.**

శనివారం మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ) అనుబంధం వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నర్సంపేట లోని ఆర్డీవో కార్యాలయం ముందర పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీల కూలీ రేట్లు పెంచాలని, అలాగే రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతులకు ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచులను నిషేధించాలని, తదితర డిమాండ్స్ తో కార్మికులతో ధర్నా నిర్వహించటము జరిగినది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెమ్ మల్లేశం హాజరై ఈ క్రింది విధంగా మాట్లాడటం జరిగినది. కేంద్రంలోని బిజెపి సర్కార్ రెండవ దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత సామ్రాజ్యవాద బౌల జాతి కంపెనీల తో కుమ్మక్కై దేశంలో అనేక సంవత్సరములుగా పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను తీసుకురావడం జరిగినది. దీని ఫలితంగా కార్మికుల శ్రమను కారు చౌకగా పెట్టుబడిదారి వర్గాలకు దోచి పెట్టుటకు బిజెపి ప్రభుత్వం పాటుపడుతుంది. మరోవైపున మతతత్వాన్ని, హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ పేద ప్రజల మధ్యల కులమాతాలను రెచ్చగొట్టి వైరుధ్యాలను సృష్టిస్తూ నిరంతరం స్వేచ్ఛగా దోపిడీ చేయడం జరుగుతుంది. ఎన్నికల ముందు పాలకవర్గాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచిపోయి ప్రజల పైన పన్నుల భారాన్ని మోపుతున్నారు. కావున కార్మిక వర్గం రైతాంగం సంఘటితంగా ఉండి ఈ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలి. ప్రధానంగా గతంలో యాజమాన్యాలతో హమాలీ కార్మికులు చేసుకున్న రేట్ల ఒప్పందం డిసెంబర్ 21 తో ముగుస్తున్నందున మళ్లీ నూతన రేట్ల ఒప్పందం చేసుకోవలసిన అవసరం ఉన్నది. ప్రస్తుత పరిస్థితులలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటి ఉన్నాయి. మరోవైపున ప్రభుత్వ విద్య, వైద్యం కనీస సౌకర్యాలు లేక పేదలకు అందని ద్రాక్ష లాగా మిగిలిపోయింది. దానితో ప్రైవేట్ విద్య, వైద్యుల దోపిడి విచ్చలవిడిగా పెరిగిపోయినది. అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తీసుకువచ్చి కనీస వేతనాలు, ఆరోగ్య బీమా సౌకర్యములు కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలి, అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయటం




జరిగినది. ఈ కార్యక్రమంలో, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, అధ్యక్షులు బొర్ర ఆనంద్, జిల్లా నాయకులు రాంచందర్, అశోక్, వీరన్న, అనిల్ మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు రొట్టె శ్రీనివాస్, చింతం యాకన్న, మంద మల్లన్న, బొల్లి శ్రీనివాస్, మెరుగు జనార్ధన్, గడ్డం శ్రీనివాస్, చిన్న పెల్లి పోషాలు,రవి, రాజు ఐలయ్య, ఏకాంబరం, రమేష్, పోశాలు,భాస రాజేందర్ మొగిలి, రవి, రమేష్, ప్రశాంత్, ఐలయ్య, వనయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదల పాలిట వరం

**సీఎం సహాయనిధి, కల్యాణ లక్ష్మీ చెక్కలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి.**

**స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.**

జఫర్గడ్ మండల కేంద్రంలో 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులు నిరుపేద లపాలిట వరంలాంటివని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. జఫర్గడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జఫర్గడ్ మండలానికి చెందిన 34 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 10 లక్షల 46 వేల విలువ గల చెక్కులను, 31 మంది ఆడ బిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా మంజూరైన 31 లక్షల



3వేల 596 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం అప్పుల ఊబిలో ఉగిసలాడుతున్నప్పటికీ పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ముఖ్యమంత్రి సహాయనిధి, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను ఆపకుండా అందించడం జరుగుతుం దన్నారు. తాను ఎమ్మెల్యేగా పదవి బాధ్యతలు చేపట్టిన మొదటి సంవత్సరంలోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గనికి 750 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరు తీసుకువచ్చానని తెలియజేశారు. పేదోడి సొంతింటి కలను సహకారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మొదటి ఏడాదిలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు ఇస్తుందన్నారు. నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అత్యధికంగా పేదలు ఎక్కువగా ఉన్నారని, మరిన్ని ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరగా రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 2500 మంజూరు ఇచ్చిందని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి




**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు కొరకు తమ అమూల్యమైన భూమిను చేసిన 863 మంది భూ నిర్వాసి తులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్లాట్లు అందిం చడంతోపాటు ఇందిరమ్మ ఇళ్ళను కూడా మం జూరు చేశారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం వరంగల్ జిల్లా గీసు గొండ మండలం శాయంపేటలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పైలాన్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిధిగా పాల్గొని తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన శాఖ ఆధ్వర్యంలో 2 కోట్ల రూపా యల వ్యయంతో నిర్మించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవ నాన్ని, 863 ఆర్ఎన్ఆర్ ప్లాట్లు కలిగిన లేఅవుట్‌ను, 58 లక్షల రూపా యల వ్యయంతో నిర్మించే వెటర్నరీ హాస్పిటల్ నిర్మాణ పనులకు, 10 కోట్ల రూపాయల వ్య యంతో ఎమ్మెస్సీమీ పార్క్ (మైక్రో మినీ స్మాల్ ఇండస్ట్రీస్) లో రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సరఫరా తదితర అభివృద్ధి పనులకు, పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో సంగేమ్ మండలం లోహిత నుండి గోపనపల్లి గ్రామం వరకు 4 కోట్ల 80 లక్షల వ్యయంతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు శంకు స్థాపన చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణానికి 50 గజాలు సరిపోవని 75 గజాలు పెంచుటకు హామీ ఇక్కువడం జరిగిందన్నారు. వాటిని కూడా ఈరోజు డ్రా ద్వారా ఎంపిక చేస్తామని అన్నారు. టెక్స్టైల్ పార్కులో ద గీసుకొండ సంగెం మహిళా సమాఖ్య లో ఉపాధి అవ కాశాలు ఉంటాయని శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పిం చడం జరుగుతుందని శాసనసభ్యులు అన్నారు.

# సీసీఐ పత్తి కొనుగోళ్లలో దోపిడిని అరికట్టాలి



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రైతుల పత్తి కొనుగోళ్లలో అవకతవకలను అరికట్టి దోపిడిని నివారించి వాస్తవ సాగుదారుల పత్తిని సిసిఐ బేశరతుగా కొనుగోలు చేయాలని అఖిల భారత రైతు సమాఖ్య ( ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఈరోజు వరంగల్ మార్కెటింగ్ ఉన్నతాధికారులైన జేడీఎం, డీడియం, డిఎంఓ, ఏనుమాముల మార్కెట్ కార్యదర్శిలను కలిసి సిసిఐ పత్తి కొనుగోళ్లలో జరుగుతున్న అవకతవకలపై రైతులకు జరుగుతున్న ఇబ్బందులు నష్టాలను వివరించి మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుసుంబ బాబూరావు మహమ్మద్ ఇస్మాయిల్ ఏఐసిటియు జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా సహాయ కార్యదర్శి గోనే రామచందర్, జిల్లా నాయకులు ఐతమ్ నాగేష్, పరిమళ గోవర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు.